18 వ వసంతంలోకి ...
సూర్య
www.suryaa.com
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 25 ఫిబ్రవరి 2025
పేజీలు : 11

పారిశ్రామిక పార్కులో భూములను కేటాయించిన

# రైతులకు నష్టపరిహార చెక్కులు అందజేత



నష్టపరిహార చెక్కులు రైతులకు అందజేస్తున్న కలెక్టర్ ప్రతీక్ జైన్.

**- కలెక్టర్ ప్రతీక్ జైన్**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): పారి శ్రామిక పార్కులో భూము లను కేటాయించిన రైతులకు నష్టప రిహార చెక్కులను అందజేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. సోమవారం కలెక్ట రేట్లోని సమావేశ మందిరంలో మిగతా 3లో

10వ తరగతి విద్యార్థులకు

# కలెక్టర్ గౌతం మార్గదర్శనం

**- స్పష్టమైన లక్ష్యంతో ముందుకు సాగాలని సూచన**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24)ః పదవ తరగతి విద్యార్థులు భవిష్యత్తు కోసం సరైన కోర్సును ఎంచుకునేలా వారికి మార్గదర్శనం చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం సూచించారు.సోమవారం కూకట్‌పల్లి మండలం ఎల్లమ్మబండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తనిఖీ చేసిన కలెక్టర్, విద్యార్థులతో ముచ్చటించారు. పదవ తరగతి తర్వాత ఏ కోర్సు తీసుకోవాలనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించేందుకు ప్రతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించి, భవిష్యత్తును నిర్మించుకునేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. మిగతా 3లో

అనంత పద్మనాభస్వామి ఆలయంతో పెంజర్లకు

# ఆధ్యాత్మిక ఖ్యాతి

▶▶ పెంజర్లలో 8 శతాబ్దాల చరిత్ర కలిగిన స్వయంభూ అనంతపద్మనాభస్వామి ఆలయ పునర్నిర్మాణ ప్రారంభోత్సవం ▶▶ ముఖ్య అతిధులుగా హాజరైన తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్, ఏఐసిసి కార్యదర్శి వంశీచంద్‌రెడ్డి, ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్‌గౌడ్‌లు ▶▶ ఆలయకమిటీ చైర్మన్ అనితారెడ్డి, మాజీ జడ్‌పిటిసి శ్యాంసుందర్‌రెడ్డి, నాయకులతో కలిసి ముఖ్య అతిధుల ప్రత్యేక పూజలు



కార్యక్రమంలో మాట్లాడుతున్న స్పీకర్, ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యేలు



అనంతపద్మనాభ స్వామివారి ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న స్పీకర్, ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యేలు

కొత్తూర్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24): 800 సంవత్సరాల చరిత్ర కలిగిన అనంత పద్మనాభస్వామి ఆలయం కొత్తూర్ మండలం పెంజర్ల గ్రామంలో ఉండడంతో ఈ గ్రామం ప్రపంచస్థాయిలో ఆధ్యాత్మిక ఖ్యాతి గడిస్తుందని తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఆలిండియా కాంగ్రెస్‌కమిటి కార్యదర్శి, సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి, షాద్‌నగర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్‌గౌడ్‌లు అన్నారు. భారతదేశంలోని కేరళ, తెలంగాణలోని వికారాబాద్‌ల తర్వాత పెంజర్ల గ్రామంలో ఈ ఆలయం ఉండడం శుభ పరిణామమని వారు పేర్కొన్నారు. మిగతా 2లో

రాత్రి సమయాల్లో

# దర్జాగా అక్రమంగా ఇసుక రవాణా

**- రాత్రి పగలు అని తేడా లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తూ ఇండ్ల ముందు ఇసుక డంపులు**
**- చోద్యం చూస్తున్న పోలీసులు రెవెన్యూ అధికారులు**



వాగులో నుంచి ఇసుక తరలిస్తున్న దృశ్యం

దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24)ః రాత్రి వేళలో ఇసుక బకాసురులు అక్రమంగా ఇసుకను తరలిస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని గండి కొడుతున్నారు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం తమకేమీ తెలియనట్టు వ్యవహ రిస్తున్నారని పలు అనుమానాలు జోరుగా వినిపిస్తున్నాయి. వికారాబాద్ జిల్లా దోమ మండల కేంద్రంలోని అలాగే చుట్టుపక్కల గ్రామాల్లో అక్రమంగా ఇసుకను తరలించి తమ తమ ఇండ్ల ముందు ఇసుక డంప్ చేసుకుంటున్నారు. ఓ పక్క ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ ఇసుకపై ఉక్కు పాదం మోపాలని అక్రమ ఇసుక రవాణా తరలిస్తే కఠినమైన చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులకు చెప్తున్నా అవి ఏమాత్రం లెక్క చేయకుండా మండల అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు స్థానికులు ఆరోపిస్తున్నారు. మిగతా 3లో

# ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన బిజెపి నేతలు

★మోడల్ స్కూల్ దేవుడెరుగు... ఉన్న స్కూల్‌లను పట్టించుకోండి.. రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి

బాలాపూర్ మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 24): వివిధ ప్రభుత్వ పాఠశాలలో సందర్శించి మోడల్ స్కూల్ దేవుడెరుగు ఉన్న స్కూలును పట్టించుకోని మాజీ మేయర్ సొంత ఊర్లోనే అధ్వానంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలని బిజెపి నేతలు అన్నారు. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్-1 బిజెపి అధ్యక్షులు రాళ్ళగూడెం రామకృష్ణారెడ్డి సోమవారం కార్పొరేషన్ లోని బడంగ్పేట్ మరియు బాలాపూర్ ప్రభుత్వ పాఠశాలలను బిజెపి నేతలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ... దేశ భవిష్యత్తు పాఠశాలలో నిర్మాణం అవుతుందని మన పెద్దలు చెప్తుంటారు. మిగతా 2లో




వివిధ ప్రభుత్వ పాఠశాలలు సందర్శించిన బిజెపి నేతలు.

# బీజేఎంసీలో పన్నులలో గోల్‌మాల్

## – మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్, మున్సిపల్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ సెక్రటరీని కోరిన కాంగ్రెస్ నాయకులు హరీష్‌గౌడ్



గండిపేట్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధి లో అను మతులు లేకుం డా చేపట్టే నిర్మాణాలు, కబ్జాల కు సహకరి స్తున్న కార్పోరేషన్ కమిషనర్ శరత్‌చంద్ర, సంబంధిత శాఖ అధికారులు పూర్తి స్థాయిలో సహకరిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు హరీష్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు ఆయా అధికారులను తొలగించాలని ఆయన ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా హరీష్‌గౌడ్ మాట్లాడుతూ.. కార్పోరేషన్ పరిధిలో పన్నుల వసూళ్లల్లో గోల్‌మాల్ జరుగుతుందని అన్నారు. వందల సంఖ్యలో కమర్షియల్ వ్యాపార సముదాయాలకు అసలు పన్నులు విధించడం లేదన్నారు. కానీ, కాలనీలలో ఉంటూ ఉద్యోగం చేసుకుంటూ నెల ఆదాయం మీద జీవనం సాగించే ఉద్యోగస్తుల మీద రెండు రెట్లు, మూడు రెట్లు అధిక పనులు విధిస్తూ వారిని తీవ్ర మనోవేదనకు గురి చేయడం జరుగుతుందన్నారు. పది సంవత్సరాల నుంచి యధావిధిగా కడుతున్న పన్నులు ఒక్కసారిగా ఎందుకు ఈ విధంగా పెంచారన్నారు. ఈ మేరకు కమిషనర్‌ను కోరినా సరిగా స్పందించడం లేదన్నారు. కార్పోరేషన్ కమిషనర్ ప్రజల పట్ల వ్యవహరిస్తున్న తీరు, ట్యాక్స్ విధానం పట్ల ఆయన మండిపడ్డారు. అదే విధంగా చెరువులకు నాళాలపై అక్రమ కట్టడాలు కట్టుకోవడానికి అనుమతులు ఇస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యను గురించి అనేక సార్లు పత్రికలలో శీర్షికలు ప్రచురించినా బేఖాతరు చేస్తూ ప్రజల సౌకర్యాలను గాలికి వదిలేసి అడ్డగోలుగా అనుమతులు ఇస్తున్నారన్నారు. ఇలాంటి వారిని వెంటనే విధుల నుంచి తొలగించాలని అన్నారు. ట్యాక్సు విషయంపై పేద, మధ్య తరగతి, సామాన్య ప్రజలు అడగడానికి వెళితే నోటికి ఇష్టం వచ్చినట్లు తిడుతున్నారని మండిపడ్డారు. డబ్బులు వసూళ్లకు ప్రత్యేకమైన టీంను పెట్టుకొని ఎక్కడైతే భవన నిర్మాణాలు జరుగుతున్నాయో అక్కడికి వారిని పంపి పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నాయని ఆరోపించారు. పత్రికలలో ప్రచురించినా ఎవరూ స్పందించడం లేదన్నారు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకొని హైడ్రా, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చెరువులను నాలాలపై అనుమతులు ఇస్తున్న ఇలాంటి ఉద్యోగులను వెంటనే విధుల నుంచి తొలగించాలన్నారు. అవసరమైతే ఈ విషయంపైకోర్టుకు వెళ్లి న్యాయం కోసం పోరాడుతామని తెలిపారు.కార్పోరేషన్ పరిధిలోని వెంకన్నకుంట నాలాను కబ్జా చేసి దానిపై కట్టిన



కట్టడాలకు అనుమతి ఇచ్చిన, పత్రికల్లో వచ్చిన శీర్షికలను కూడా కంప్లైంట్ జత చేశామని వివరించారు. గత సంవత్సరం ఇంటి పన్నులు రివైజ్ చేయాలని ఇచ్చిన దరఖాస్తును ఇప్పటి వరకు పట్టించుకోలేదన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ఫైన్లతో సహ కలిపి రెండు, మూడు రెట్లు రావడం జరిగిందన్నారు. అధికారి నిర్లక్ష్యంతో వే లాది మంది ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. నాలాపై నిర్మించిన ఈ అక్రమ నిర్మాణం వల్ల వర్షాకాలంలో నేషనల్ హైవేపై ప్రజలు పడుతున్న ఇబ్బందులకు కూడా ఫోటో రూపంలో, వీడియో రూపంలో జత చేయడం జరిగిందని వివరించారు. హైవేలపై 150 మీటర్లలోపు ఈ విధంగా అనుమతులు ఇచ్చి ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న, నిర్లక్ష్యం ప్రవర్తిస్తూ అడ్డదారులు తొక్కుతూ ప్రజల సమస్యలను గాలికి వదిలేసే ఇలాంటి అధికారులను వీలైన ంత త్వరగా విధుల నుంచి తొలగించాలని కోరినట్లు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలలను సందర్శించిన బిజెపి నేతలు



అధ్వానంగా తయారైన బాత్ రూమ్‌లు

**మొదటిపేజీ తరువాయి...** పాఠశాలలో మంచి విద్యను అందిస్తే భవిష్యత్తులో విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని దేశ భవిష్యత్తుకు బంగారు బాటలు వేస్తారనేది ఒక నమ్మకమని కానీ ఇక్కడ ప్రభుత్వ బడుల్లో సరైన మౌలిక వసతులు కూడా లేక విద్యార్థులు చదువుకోవాలంటేనే భయపడాల్సిన పరిస్థితులు నెలకొన్నాయని పేర్కొన్నారు. సరైన బాత్రూం వసతులు లేక విద్యార్థులు బడి అంటేనే భయపడుతున్నారని ఇంతటి దుర్భర పరిస్థితిలో బాలాపూర్ ప్రభుత్వ బడి ఉందని అన్నారు. ఇది మాజీ మేయర్ సొంత ఊర్లో ఉన్న ఇప్పటికి పట్టించుకోకపోవడం పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే టీచర్ల కొరతతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రధానోపాధ్యాయులు సైతం తన ఆవేదనను వ్యక్తం చేశారని అన్నారు. వెంటనే బాలాపూర్ ప్రభుత్వ పాఠశాల సమస్యలను ప్రభుత్వం పట్టించుకుని విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నడికుడ యాదగిరి, మాజీ కార్పొరేటర్ గౌర రమాదేవి శ్రీనివాస్, రేసు నరసింహారెడ్డి, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నవారు శ్రీనివాస్ రెడ్డి, కొంతం ప్రకాష్ రెడ్డి, రావుల మల్లేష్, జగదీశ్వర్ రాజు, మోర మహేందర్, లాలా సందీప్, కుంటి భాస్కర్, క్యారగారి అరవింద్, స్వీకృత్ రెడ్డి, ప్రవీణ్ గౌడ్, గడ్డం మధుతేజ తదితరులు పాల్గొన్నారు.

## అనంత పద్మనాభస్వామి ఆలయంతో పెంజర్లకు

# ఆధ్యాత్మిక ఖ్యాతి

**మొదటిపేజీ తరువాయి...** కొత్తూర్ మండలం పెంజర్ల గ్రామ శివారులో పునర్నిర్మించిన 800 ఏళ్ల నాటి స్వయంభు అనంతపద్మనాభస్వామి దేవాలయ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని సోమవారం ఆలయకమిటి చైర్మన్ బెజవాడ అనితారెడ్డి, మాజీ జడ్పిటిసి మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, ఆలయకమిటి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, ఆలిండియా కాంగ్రెస్‌కమిటి కార్యదర్శి, సిడబ్లుసి ప్రత్యేక ఆహ్వానితులు డాక్టర్ చల్లా వంశీచంద్‌రెడ్డి, షాద్‌నగర్, రాజేంద్రనగర్ ఎమ్మెల్యేలు వీర్లపల్లి శంకర్, ప్రకాష్‌గౌడ్‌లు ముఖ్యఅతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు ప్రముఖులతో కలిసి స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్పీకర్, ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ కేరళలోని అనంత పద్మనాభ స్వామి ఆలయం తర్వాత వికారాబాద్‌లో అంతటి పెద్ద ఆలయం ఉందని, ఇప్పుడు పెంజర్లలో 8 శతాబ్ధాల కాలం నాటి స్వయంభు అనంత పద్మనాభ స్వామి ఆలయం వెలవడం ఎంతో గొప్ప విషయమన్నారు. దేశంలో ఈ మూడు ప్రాంతాలు స్వయంభూ ఆధ్యాత్మిక ప్రఖ్యాతిని గాంచుతాయని వారు పేర్కొన్నారు. ఎంతో గొప్ప విశేషం కలిగి భక్తులను విశేషంగా ఆకర్షిస్తున్న ఈ ప్రాంతం భవిష్యత్తులో ఎంతో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా విరసిల్లుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఒకప్పుడు అడవి ప్రాంతంగా ఉండే ఈ ప్రాంతంలో శతాబ్ధాల ఏళ్ల స్వయంభు అనంత పద్మనాభ స్వామి ఆలయం ఉండడం, దాని మహిమాన్వితమైన విశేషతను గుర్తించి మాజీ జడ్పిటిసి శ్యాంసుందర్‌రెడ్డి, ఆలయకమిటి చైర్మన్ బెజవాడ అనితరెడ్డిలు అభివృద్ధి చేయడం అభినందనీయమని ప్రశంసించారు. ప్రభుత్వం ద్వారా పెంజెర్ల ఆలయానికి ప్రత్యేక నిధులు కేటాయించి ఇక్కడ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు ప్రభుత్వం ద్వారా మాట్లాడి ఆదేశాలు జారీ చేయిస్తానని ఈ సందర్భంగా స్పీకర్ ప్రసాద్‌కుమార్ చెప్పారు.

**పెంజర్ల ఆధ్యాత్మిక ప్రాంతంగా అభివృద్ధి చెందాలి : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

షాద్‌నగర్ నియోజకవర్గంలోని పెంజర్ల గ్రామం ఆధ్యాత్మిక ప్రాంతంగా అభివృద్ధి చెందాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. 800 ఏళ్ల నాటి స్వయంభు అనంత పద్మనాభ స్వామి ఆలయాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దినందుకు నిర్వాహకులు బెజవాడ అనితారెడ్డి, మాజీ జడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డిలను ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వం ద్వారా తన వంతు సహకారం ఈ ఆలయానికి ఎల్లవేళలా ఉంటుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నారు. ఆలయ అభివృద్ధి కోసం స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూడా ప్రభుత్వంతో మాట్లాడతానని హామీ ఇవ్వడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంతంలో అనేక ఆధ్యాత్మిక క్షేత్రాలు ఉన్నాయని ఈ నియోజకవర్గ ఎల్లప్పుడు భక్తి మార్గంలో ప్రజలు నడిచే విధంగా మరింత ఆధ్యాత్మిక శక్తి రావాలని ఆయన స్వామిని వేడుకున్నట్లు తెలిపారు. పునర్నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమానికి పిలవగానే వచ్చిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ అదేవిధంగా ఏఐసీసీ జాతీయ కార్యదర్శి చల్లా వంశీచంద్ రెడ్డి, రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నియోజకవర్గంలోని నలుమూలల నుండి వచ్చిన భక్తులు కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు మీడియా ప్రతినిధులకు ఎమ్మెల్యే శంకర్ ధన్యవాదాలు తెలిపారు.

## శివ నామ స్మరణతో నే ముక్తికి మార్గం గురు బ్రహ్మశ్రీ కమ్మరి భూపాల చారి





జి ల్లే డు- చౌద రీ గూడ. మేజర్ న్యూస్ (పి బ్ర వరి 24): మండల పరిధిలోని లక్ష్మి దేవి పల్లి లొ సోమ వారం నా డు శివ దీక్ష స్వాములు గ్రామము లోని శివాలయ ము లో ద్వ దశ జోతిర్ లి లింగా ల మహా పడి పూజా శివస్వములకు మణికంఠ బజన మండలి ఆ దేర్యము లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా గురు స్వామి భుపాలచరి మాట్లాడుతూ ప్రతిఒక్కరు మనసును ఏకాగ్రత తో ఉంచి ధ్యానము చేస్తే కచ్చితంగా భగవ తు డు అనుగ్రహము పొంద వచ్చునని ఆయన అన్నారు శివశ్వములు 41 రోజులు కటిన దీక్ష చేస్తున్న స్వాముల కు శివ నామ స్మరణతో ఆ నీలకంఠుడు ఏళ్ల వేళల ఆ దు కుంటాడని ఆ యన తెలిపారు ఈ కార్యక్రమంలో గురు స్వాములు కొండి యదయా. యాదవ రెడ్డి అంజి వెంకటేష్. నవీన్. వెంకట్ రామ్ రెడ్డి అన్నసరం రమేశ్. కుమార్. స్వామి. భక్తులు. గ్రామస్థులు. తదితరులు పాల్గొన్నారు.

# లచ్చిరాము కుటుంబానికి చేయూత



మహేశ్వరం,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి24): మండలంలోని గంగారం గ్రామ పంచాయితిలోని మైలర్‌బాయితండా గ్రామానికి చెందిన మునవత్ లచ్చిరాము మరణించడానికి తెలుసుకొని మాజీ సర్పంచ్ మునవత్ సాలీవీరానాయక్ సోమవారం వారి కుటుంబ సభ్యులకు సంతపం తెలియజేశారు.అనంతరం కుటంబనికి 10వేల రూపాయాల ఆర్థిక సహాయం అందజేశారు.

## ఇబ్బంది పడుతున్న రైతులకు దారి చూపిన మాజీ సర్పంచ్ దండు ఇస్తారి



శంషాబాద్, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24) : శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్ పల్లి గ్రామానికి అనుసంధానమైన కేబి దొడ్డి గ్రామా రెవిన్యూ పరిధి లోని దాదాపు 15 మంది గ్రామ రైతులకు పొలాలకు వెళ్లే మార్గం లేక త్రీవ ఇబ్బందలు పడుతున్నారు. ఈ సమస్య తెలుసుకున్న గ్రామ మాజీ సర్పంచ్ దండు ఇస్తారి పక్కనే ఉన్న భూమి యజమానులతో చర్చించి రైతులు పడుతున్న ఇబ్బంది తెలియచేసి ఇరువురికి తగిన న్యాయం చేసి రోడ్ మార్గాన్ని చూపించి వేయించారు. ఇందుకు రైతులు సంతోషం వ్యక్తం చేసి గ్రామ సర్పంచ్ దండు ఇస్తారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమం లో ప్రభాకర్ గౌడ్ , మల్లికార్జున్ యాదవ్ , నసీర్ ఉద్దీన్ , ఇటిక పల్లి సిద్దయ్య , గొంగళ్ల శ్రీశైలం , మొయినుద్దీన్ , మునీర్ ,ఇటిక పల్లి గోపాల్ , బండ్ల గూడెం శివ కుమార్ గౌడ్ , గొంగళ్ల ఆంజయ్య , కుమ్మరి జంగయ్య , చాకలి పోచయ్య , బైండ్ల చంద్రమ్మ , తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి నాలుగు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు...

- బ్రహ్మాండంగా జరిపేందుకు మందిరం ముస్తాబు
- ఏర్పాట్లు చేస్తున్న వాసు నాయక్ పవర్ ఆల్ ఇండియా బంజారా సంఘం అధ్యక్షులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత శంకర్ నాయక్ పవర్



**తాండూర్ రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 23):** వికారాబాద్ జిల్లా తాండూరు నియోజకవర్గంలోని అంతరం తండాలో వెలిసిన భూకైలాస్ దేవస్థానంలో నేటి నుంచి నాలుగు రోజుల పాటు బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా జరిపేందుకు మందిరం ముస్తాబైంది. తాండూరు పట్టణ శివారులో ఉన్న అంతారం భూకైలాస్ దేవస్థానం ఆలయాలలో మహాశివరాత్రి వేడుకలను అంగరంగ వైభవంగా జరిపేందుకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి.

**జ్యోతిర్లింగాలు....** ఇక్కడి భూకైలాస్ దేవస్థానంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు ప్రతి సంవత్సరం వైభవంగా నిర్వహిస్తారు. భక్తులు కర్ణాటక, మహారాష్ట్రతో పాటు హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్ నగర్ తదితర జిల్లాల నుంచి అధిక సంఖ్యలో తరలిరానున్నారు. తాండూరు నుంచి సుమారు 2-3 కిలోమీటర్ల దూరంలో అంతారం తండా ఉన్నది. శివస్వాములు కొంత మంది ఇక్కడే మాలను తీస్తారు. విశాలమైన ప్రాంగణంలో పచ్చని చెట్ల మధ్య కనిపిస్తుంది ఈ గుడి. భూకైలాస్ దేవస్థాన ప్రాంగణంలోకి అడుగుపెడితే మొదట 65 అడుగుల భారీ శివుడి విగ్రహం ఉంటుంది. అక్కడినుంచి కాస్త ముందుకెళ్తే నీటి మార్గం ద్వారా లోపలికి వెళ్లేలా ప్రత్యేక ఏర్పాటు చేశారు. ఆ నీటిలో ద్వాదశ జ్యోతిర్లింగాలు ఉంటాయి. ప్రాంగణంలో వీరభద్రుడు, ఆంజనేయుడు, వినాయకుడు, తుల్జాభవానీ, కాళికాదేవి వంటి భారీ విగ్రహాలనూ దర్శించుకోవచ్చు.



**శక్తి పీఠాలు కూడా....** భూకైలాస్ లో ఈ ఏడాది కొత్తగా పలు దేవతా మూర్తుల ప్రతిష్టాపనతో పాటు శక్తి పీఠాలు, నవగ్రహ విగ్రహాల ప్రతిష్టాపన చేస్తున్నారు. మహాశివ రాత్రి రోజు శక్తి పీఠాలు, ఆత్మలింగ ప్రతిష్టాపన, శని దేవుని ప్రతిష్టాపన, నవగ్రహాల ప్రతిష్టాపన నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులకు నిత్యాన్నదాన కార్య క్రమం ఏర్పాటు కూడా చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకునేందుకు కొంతమంది యువతను ఏర్పాటు చేశారు. వాసు పవర్ నాయక్, శంకర్ పవర్ నాయక్ దంపతులు ప్రత్యేక హోమంలో పాల్గొంటారు.





# కనుల పండుగగా శివలింగ ప్రతిష్ఠాపణ...




**తాండూరు రూరల్,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 24):** మండల పరిధిలోని చంద్రవంచ గేటు సమీపంలో ఉన్న పల్లెగూడ హనుమాన్ దేవాలయం వద్ద ఆధ్మాత్మిక వాతవారణం నెలకొంది. పల్లెగూడ హనుమాన్ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో గత రెండు రోజుల నుంచి పూజ, భజన కార్యక్రమాలు నిర్వహించారు. జై భరత్ మాత సేవ సమితి,న్యూఢిల్లీ ఆశ్రమ గురు హవా మల్లినాథ్ మహ రాజ్ నిరుగుడి స్వామి ఆధ్వర్యంలో శివలింగ ప్రతిష్ఠాపణ కార్యక్రమం చేపట్టారు. 3 కిలో మీట ర్లు నడికి చంద్రవంచ సమీపంలో ఉన్న వాగులో నుంచి శివస్వాములు, గ్రామస్తు లు గంగనీళ్లు తీసుకొచ్చి స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఆ తర్వాత మహా శివస్వాముల పడి పూజ చేపట్టారు. శివలింగ దేవాలయంకు భూమి విరాళంగా ఇచ్చన దాతలు అగ్గనూర్ అశోక్, శోభవతి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. కరణ్‌కోట్, ఓగిపూర్, చంద్రవంచ, చిట్టిఘనాపూర్ తో పాటు పలు గ్రామాల నుంచి కుటుంబ సభ్యులు ప్రత్యేక పూజలు చేశారు. కరన్ కోట్, ఓగిపూర్,చంద్రవంచ, చిట్టిఘనాపూర్‌తో పాటు పలు గ్రామాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. శ్రీ గురు హవా మల్లినాథ్ మహరా జ్ నిరుగుడి స్వామి భక్తులకు దర్శనం ఇచ్చారు. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 7763లు శివ లింగాలు స్థాపించినట్లు స్వామి తెలిపారు. చంద్రవంచ పల్లెగూడ హన్ మాన్ దేవాలయంతో పాటు శివాలయం దినదినాభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అగ్గనూర్ అశోక్ కుమార్, విజయకుమార్, ధర్మిది రవికుమార్,ప్రభాకర్ రెడ్డి,వీరారెడ్డి, శ్రీకాంత్ గౌడ్, పరుశురాం, విజయ్, అంజిలప్ప, అనంతప్ప, నర్సింలు పాల్గొన్నారు.



# రైతులకు చెక్కులు పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్



బొంరాస్‌పేట్ / దుద్యాల, ఫిబ్రవరి 24 (మేజర్‌న్యూస్): దుద్యాల మండలంలో ఇండస్ట్రీయల్ కారిడార్ కోసం భూములు ఇచ్చిన రైతులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ పరిహారం చెక్కులు పంపిణీ చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ లో హకీంపేట్ గ్రామానికి చెందిన రైతులకు తాండూర్ సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్‌తో కలిసి నష్టపరిహారం చెక్కులను పంపిణీ చేసి మాట్లాడారు. భూములు కోల్పోయిన రైతులు ప్రభుత్వం అందించిన పరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతులు తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు డబ్బులను వినియోగించుకోవాలని సూచించారు. హకీంపేట్‌లో 93 ఎకరాల 16 గుంటల భూమిని ఇండస్ట్రీయల్ కారిడార్ కోసం 62 మంది రైతుల అంగీకారంతో భూములను సేకరించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, టీజీఐఐసీ జోనల్ మేనేజర్ శారద, అసిస్టెంట్ జాయిన్ మేనేజర్ అజీమా సుల్తానా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శేరి రాజేశ్‌రెడ్డి, దుద్యాల తహ సీల్దార్ కిషన్‌నాయక్, కాంగ్రెస్ బొంరాస్‌పేట్ మండల అధ్యక్షుడు నర్సిములుగౌడ్, రాంచంద్రారెడ్డి, నర్సిములునాయుడు, హకీంపేట్ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, యుగేంధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పారిశ్రామిక పార్కులో భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహార చెక్కులు అందజేత

మొదటిపేజీ తరువాయి...



రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్ జైన్.

కొడంగల్ నియోజకవర్గం, దుద్యాల మండలం, హకీంపేటకు సంబంధించిన రైతులకు నష్ట పరిహార చెక్కులను తాండూర్ సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తో కలిసి జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ... భూములు కోల్పోయిన రైతులు ప్రభుత్వం అందజేసిన నష్టపరిహారాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నష్టపరిహారం పొందిన రైతులు తమ కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ఇట్టి డబ్బులను వినియోగించుకోవాలని ఆయన సూచించారు. దుద్యాల మండలం హకీంపేటలో 93.16 ఎకరాల భూమిని బహుళార్థసాధక పారిశ్రామిక పార్కుకు 62 మంది రైతులు తమ భూములను కేటాయించేందుకు సమ్మతి తెలుపనైనది. పారిశ్రామిక పార్కు కు భూములను కేటాయించిన రైతులకు నష్టపరిహార చెక్కులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, టీజీఐఐసి జోనల్ మేనేజర్ ఓవిటి శారద, అసిస్టెంట్ జాయిన్ మేనేజర్ అజీమా సుల్తానా, గ్రంధాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి,దుద్యాల తహసిల్దార్ కిషన్, హకీంపేట రైతులు పాల్గొన్నారు.

## రాత్రి సమయాల్లో
## దర్జాగా అక్రమంగా ఇసుక రవాణా



ఇండ్ల ముందు నిల్వ ఉంచిన ఇసుక.

ఇకనైనా మండలాధికారులు ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

**రాత్రికి రాత్రి ట్రాక్టర్ల కొద్దీ అక్రమ ఇసుక రవాణా : కాంగ్రెస్ పార్టీ నాయకులు రాములు గౌడ్**



దోమ మండల పరిధిలోని దిర్సం పల్లి గ్రామానికి ఆమడ దూరంలో ఉన్న వాగులో నుంచి రాత్రి వేళలో ఇసుకను మాయం చేస్తున్నారు. దిర్సం పల్లి గ్రామంలో పక్కనే ఉన్న వాగులో నుంచి రాత్రి సమయంలో తమ ఇష్టానుసారంగా వాగులోనుంచి ఇసుకను తరలిస్తున్నా సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నిరేతిన్నట్లు వ్యవహరిస్తున్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు కలెక్టర్ గౌతం మార్గదర్శనం

మొదటిపేజీ తరువాయి...

**విద్యార్థులతో కలెక్టర్ ప్రత్యక్ష చర్చ:**



కలెక్టర్ గౌతం విద్యార్థులతో మాట్లాడి, వారి భవిష్యత్తు ప్రణాళికల ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఏ గ్రూపు ఎంచుకోవాలనుకుంటు న్నారో, భవిష్యత్తులో ఏ విద్యను అభ్యసించాలనుకుంటున్నారో తెలుసుకుని వారికి అవసరమైన సూచనలు ఇచ్చారు. విద్యే భవిష్యత్తును తీర్చిదిద్దుతుందని, కృషి, పట్టుదల, క్రమశిక్షణతో ముందుకు సాగాలని విద్యార్థులకు ఆయన సూచించారు.

**ఎఫ్ఎల్ఎన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్ ల్యాబ్ ప్రారంభం**

ఈ సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ అందించిన ఎఫ్ఎల్ఎన్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ టూల్ ద్వారా భాషా, గణిత సామర్థ్యాలలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేక శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు చేసిన ల్యాబ్‌ను కలెక్టర్ ప్రారంభించారు. విద్యార్థులు రోజుకు 20 నిమిషాల పాటు ఈ టూల్ ఉపయోగించేందుకు ఉపాధ్యాయులు ప్రోత్సహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ శ్యాంప్రకాష్, తహసీల్దారు స్వామి, డిఈఓ విజయకుమారి, పాఠశాల హెడ్ మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు శివాలయాలు ముస్తాబు

▶▶ కొల్కులపల్లి రామలింగేశ్వర ఆలయం, ఆర్కపల్లి కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయం, పెద్దమాడ్గుల స్వయంభూశివాలయానికి పెద్ద సంఖ్యలో తరలిరానున్న భక్తులు ▶▶ భక్తులకు విసతృత ఏర్పాట్లుగావిస్తున్న ఉత్సవ నిర్వాహకులు, ఆలయకమిటీలు



బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన కొల్కులపల్లి రామలింగేశ్వరాలయం



ఆర్కపల్లి కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయంలో ఉత్సవాల ఏర్పాట్లు

మాడ్గుల, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24): మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు మాడ్గుల మండలంలోని వివిధ గ్రామాల శివాలయాలు ముస్తాబయ్యాయి. ఈనెల 26న నిర్వహించనున్న శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆయా ఆలయాలకు పెద్ద సంఖ్యలో తరలివచ్చే భక్తులకు విస్తృత ఏర్పాట్లు గావిస్తున్నట్లు ఆయా గ్రామాల ఆలయకమిటిలు, ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. ఈసందర్భంగా మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామంలోని రామలింగేశ్వర ఆలయంలో ఉదయం 7గంటలకు గణపతిపూజ, పుణ్యహావాచనం, కలశస్థాపన, విగ్రహాభిషేకాలు, 11గంటలకు అగ్నిప్రతిష్ట, గణపతి, దుర్గారుద్రహోమాలు, సాయంత్రం 4గంటలకు శివపార్వతుల ఊరేగింపు, రాత్రి 12గంటల 46 నిమిషాలకు లింగోద్భవ కాలంలో అభిషేకం, అలంకరణ కార్యక్రమాలు ఉంటాయని రామలింగేశ్వర దేవాలయ వార్షికోత్సవ, శివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వాహణ కమిటి నేత, మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. అదేవిధంగా ఈనెల 27న ఉదయం 11గంటలకు ఆలయ ప్రాంగణంలో భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆర్కపల్లి కాశీవిశ్వేశ్వర వీరాంజనేయస్వామి ఆలయంలో ఈనెల 25, 26, 27 మూడురోజుల పాటు శివరాత్రి బ్రహ్మోత్సవాలను వైభవంగా నిర్వహించేలా ఆలయకమిటి, ఉత్సవకమిటి నాయకులు ఏర్పాట్లుగావించారు. ఉత్సవాలను పురస్కరించుకొని ఈనెల 25న సాయంత్రం గణపతిపూజ, ధ్వజారోహణ, పుణ్యహవాచనం కార్యక్రమాలు ఉంటాయని, అదేవిధంగా ఈనెల 26న ఉదయం5-30గంటలకు మంటపారాధన, 6గంటలకు స్వస్తిహవాచనము, 9-30గంటలకు హోమం, మధ్యాహ్నం 12గంటలకు స్వామివారికి అభిషేకాలు, సాయంత్రం 4గంటలకు భక్తులకు పండ్ల పంపకం, రాత్రి 7గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, 10గంటలకు ప్రదూషపూజలు, ఎదుర్కోళ్ళు 11గంటల 55 నిమిషాలకు శివపార్వతుల కళాయణోత్సవం, తదుపరి అమ్మవారి చీరల పంపకం, భజన కార్యక్రమాలు ఉంటాయని ఉత్సవకమిటి, ఆలయకమిటి సభ్యులు తెలిపారు. అదేవిధంగా ఈనెల 27న ఉదయం 8గంటలకు ఆంజనేయస్వామికి ఆకుపూజలు, 11గంటలకు పూర్ణాహుతి, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ కార్యక్రమాలతో పాటు సాయంత్రం 6-30గంటలకు స్వామివారి పల్లకిసేవ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని వారు వివరించారు. అదేవిధంగా మాడ్గుల మండలం పెద్దమాడ్గుల స్వయంభూశివాలయంలో ఆలయ వ్యవస్థాపక అధ్యక్షులు, అభ్యుధయ భారత్ ఫౌండేషన్ చైర్మన్ సూధిని పద్మారెడ్డి, ఆలయకమిటి చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డి, ఆలయకమిటి సభ్యుల ఆధ్వర్యంలో ఈనెల 26, 27 తేదిలలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లుగావిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవాలలో భాగంగా ఈనెల 26న ఉదయం 6గంటల నుండి 11-30గంటల వరకు అభిషేకాలు, సాయంత్రం 4-30 గంటల నుండి పునర్ధర్శనం, ప్రదోషపూజలు, రాత్రి 9-45 గంటలకు శివపార్వతుల కళ్యాణోత్సవం, రాత్రి 12గంటలకు లింగోద్భవ సమయంలో అభిషేకాలు కార్యక్రమాలు ఉంటాయని , అదేవిధంగా ఈనెల 27న ఉదయం 10-30గంటలకు మహాప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని ఆలయవ్యవస్థాపక అధ్యక్షులు సూధిని పద్మారెడ్డి, ఆలయకమిటి చైర్మన్ సూధిని మనోహర్‌రెడ్డిలు తెలిపారు.



మహాశివరాత్రి వేడుకలకు పెద్దమాడ్గుల స్వయంభూ శివాలయం ముస్తాబు

# మధ్యాహ్నా భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24): పెండింగ్‌లో మధ్యాహ్నా భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని సీఐటీయు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్ అన్నారు. సోమవారం చలో కలెక్టర్‌రేట్ కార్యాలయానికి కందుకూరు నుండి పెద్ద ఎత్తున బయలుదేరి వెళ్లారు. ఈసందర్భంగా మాట్లాడుతూ...గత 6 నెలలుగా 9,10 తరగతులు చదువుతున్న విద్యార్థులకు వండిపెట్టిన బిల్లురాలేదని అన్నారు. బహిరంగ మార్కెట్లో పెరిగిన ధరలకు అనుగుణంగా బిల్లులు చెల్లించడం లేదన్నారు. ప్రభుత్వం కార్మికులు సమస్యలను గుర్తించి పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షురాలు ప్రభావతి, అశ్విని, గీత,బాలమణి, లక్ష్మమ్మ, కృష్ణవేణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# లంచం తీసుకుంటూ ఏసిబికి దొరికిన జిహెచ్ఎంసి బిల్ కలెక్టర్ అతని సహాయకుడు



రాజేంద్రనగర్ (మేజర్ న్యూస్ )రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవపల్లి డివిజన్ వార్డ్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ ఏసీబీ కి దొరికిన జిఎచ్ఎంసి బిల్ కలెక్టర్ మధు అతని సహాయకుడు ఏసీబీ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం కాటేదన్ లోని ఒక ఫ్యాక్టరీ కి చెందిన ప్రాపర్టీ టాక్స్ పెంచకుండా ఉండెందుకు బిల్ కలెక్టర్ అతని సహాయకుడు లంచం డిమాండ్ చేయడంతో కంపెనీ యజమాని ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో అధికారులు వాలా పన్ని 45000 వేలు లంచం తీసుకుంటున్న బిల్ కలెక్టర్ అతని సహాయకుడిని అరెస్ట్ చేసి నాంపల్లి కోర్ట్ లో హాజరు పరిచము అన్నారు ఎవరైన అధికారులు లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ అధికారుల దృష్టికి తీసుకొని రావాలి అన్నారు.

# మున్సిపల్ సిబ్బందికి ఎల్ఆర్ఎస్‌పై అవగాహన



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 24) : ఎల్ఆర్ఎస్ పై మున్సిపల్ సిబ్బంది కి అవగాహన కల్పించడం జరిగిందని తుర్కయంజాల్ మున్సిపల్ కమీషనర్ కె.అమరేందర్ రెడ్డి అన్నారు. సి డి ఎం ఏ, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సోమవారం మున్సిపాలిటీ పరిధిలోని రాగం కూడా వార్డ్ కార్యాలయంలో ఎల్ఆర్ఎస్ అప్లికేషన్ ప్రాసెస్ పై టౌన్ ప్లానింగ్ విభాగం, వార్డ్ ఆఫీసర్ లు, బిల్ కలెక్టర్లు, ఆర్ ఓ, ఆర్ ఐ లకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# గతంలో రంజాన్ కానుకలు...నేడు అందేనా

▶▶ రంజాన్ మాసంలో మసీదుల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయండి

▶▶ మున్సిపల్ కమిషనర్ కు వినతి పత్రం అందించిన బిఆర్ఎస్ నాయకులు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24):గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేసిఆర్ ముస్లింలకు రంజాన్ మాసంలో ముబారక్ కానుకలు అందించేవారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రంజాన్ ముబారక్ కానుకలు ఇస్తారన్న నమ్మకం లేదని జల్ పల్లి బిఆర్ఎస్ నాయకులు ఎద్దేవా చేశారు.మాజీ మంత్రి,మహేశ్వరం నియోజకవర్గం ఎమ్మెల్యే పి. సబితా ఇంద్రారెడ్డి ఆదేశాల మేరకు సోమవారం జల్ పల్లి మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామేద్, మాజీ ఎంపీటీసీ షేక్ అఫ్జల్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామ్ ను కలిసి రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా మసీదుల వద్ద పారిశుధ్య పనులు చేపట్టాలని వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ప్రతి రంజాన్ పండుగకు ప్రత్యేక నిధులు కేటాయించి, మసీదులు, ఈద్గాహ్ ల వద్ద ఏర్పాట్లు చేయించేవారని గుర్తు చేశారు. తెలంగాణలోని ప్రతి నియోజకవర్గంలో ప్రభుత్వం తరపున ఇఫ్తార్ పార్టీలు, పేదా ముస్లిం సోదరులకు రంజాన్ ముబారక్ కానుక గా దుస్తులు అందించారని అన్నారు. కానీ నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ముస్లింల సంక్షేమన్ని విస్మరించిందని, కొద్దీ రోజుల్లో రంజాన్ మాసం ప్రారంభం కాబోతున్న, ప్రభుత్వం తరపున ఎలాంటి ఏర్పాట్లు చేపట్టలేదని విమర్శించారు. ఈ రంజాన్ మాసంలో కూడా ముస్లింలకు రంజాన్ ముబారక్ కానుకలు ఇస్తారన్నా నమ్మకం లేదని ఏద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలి : చేవెళ్ల ఏపీఎం శోభరాణి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 24): ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకోవాలని చేవెళ్ల ఏపీఎం శోభరాణి అన్నారు. సోమవారం చేవెళ్ల మండల సమాఖ్య కార్యాలయంలో మహిళకు పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రతి మహిళ ఆరోగ్యంగా ఉండాలంటే మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. ప్రతి రోజు గుడ్లు, ఆకుకూరలు తీసుకోవాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. ఈకార్యక్రమంలో మహిళా సమాఖ్య ఉద్యోగులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# చలివేంద్రాల ఏర్పాటుతో ఎంతో మందికి ఉపయోగం..




మణికొండ మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): చలివేంద్రాల ఏర్పాటు ఎంతో మందికి ఉపయోగపడుతుందని అందె లక్ష్మణ్‌రావు అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని వీఆర్ 4 సహయోగ్ ట్రస్టు ఆధ్వర్యంలో గత సంవత్సరం మణికొండ మున్సిపల్‌లోని 9 కూడల్లలో బాటసారుల కోసం చలివేంద్రాలు ఏర్పాటు చేశామని ట్రస్టు మేనేజింగ్ ట్రస్టి అందె లక్ష్మణ్‌రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సరం 9 కూడల్లలో ఏర్పాటు చేశామని ఇప్పుడు 14 కూడళ్లలో ఏర్పాటు చేస్తామని మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్‌కి వినతి పత్రం అంద జేశారు. అనుమతులు మంజూరు కాగానే వెంటనే ఉచిత మంచినీరు సరఫరా మొదలు పెడుతామని అన్నారు.

# ఈ కార్యాలయంలో పర్సెంటేజ్ ఇవ్వాల్సిందే..

● పర్సెంటేజ్ ఇచ్చుకో.. పనులు నాసిరకం చేసుకో...! ● పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖలో పర్సెంటేజ్ పర్వం.. ● పర్సంటేజీలు ఇస్తేనే ఎంబీ రికార్డు.. లేదంటూ ఫైల్ మూలకే.. ● కాంట్రాక్టర్లను పట్టి పీడిస్తున్న పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు.. ● వికారాబాద్‌లో ఏఈ నుండి ఈఈ వరకు చేతులు తడపాల్సిందే..! ● దీంతో పనులు నాసిరకంగా చేస్తున్న కాంట్రాక్టర్లు..? ● పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులపై జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రత్యేక నిఘా పెట్టాలని కోరుతున్న ప్రజలు



జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ కార్యాలయం.

**వికారాబాద్, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24)**ః కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పల్లెల అభివృద్ధి కోసం విడుదల చేస్తున్న నిధులు చాలా చోట్ల మట్టి పాలు అవుతున్నాయి. ఈ నిధులతో పల్లెలు అభివృద్ధి దేవుడెరుగు.. అధికారులు మాత్రం దిన దినం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వ నుండి వచ్చే నిధులు కొందరి కుక్కుర్తి అధికారుల వలన సగం నిధులు మధ్యలోనే ఆవిరి అవుతున్నాయి. మిగిలిన సగం నిధులతో గ్రామాలలో తూతూ మంత్రంగా పనులు చేసి కాంట్రాక్టర్లు చేతులు దులుపుకుంటున్నారు. ముఖ్యంగా ఇది వికారాబాద్ జిల్లా కేంద్రంలో జరగడం గమనార్హం.. వాస్తవంగా... పల్లెల్లో జరిగే ప్రతి పని సీసీ రోడ్లు, ప్రభుత్వ భవన నిర్మాణాలు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ ఆధ్వర్యంలో జరుగుతాయి. ఈ అభివృద్ధి పనులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఏటా గ్రామ గ్రామానికి కోట్ల నిధులు విడుదల చేస్తాయి. గ్రామాలకు కేటాయించిన నిధులతో కాంట్రాక్టర్ల ద్వారా పంచాయతీ రాజ్ శాఖ అధికారుల పర్యవేక్షణలో పనులు చేయాల్సి ఉంటుంది. పనులు పూర్తయిన అనంతరం అధికారులు పనులకు సంబందించి కొలతలు, క్వాలిటీని పరిశీలించి ఎంబి రికార్డు చేయాల్సి ఉంటుంది. దీంతో చేసిన పనులకు కాంట్రాక్టర్లకు డబ్బులు జమ అవుతాయి. ఇలా ప్రభుత్వాల నిధులతో గ్రామాలలో జరిగే పనులు నాణ్యత ప్రమాణాలతో చేపట్టేలా చర్యలు తీసుకోవడం అధికారుల బాధ్యత. కాని వికారాబాద్‌లో మాత్రం పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ అధికారులు దీనికి విరుద్ధంగా వ్యవహరిస్తున్నట్లు తెలుస్తుంది. కింది స్థాయి నుండి పై స్థాయి అధికారి వరకు చేతులు తడిపితే తప్పా ఫైల్ ముందుకు సాగదనే విషయం బహిరంగ రహస్యం..

**అధికారులకు పర్సంటేజ్‌లు ఇవ్వడంతోనే నాసిరకం పనులా..?**

వికారాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ఈ మధ్య జరిగిన పనులను చూస్తే అధికారుల పని తీరు ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. మండల పరిధిలోని గ్రామాలలో ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో 5 నుండి 30 లక్షల వరకు వివిధ గ్రామాలకు నిధులు మంజూరు అయ్యాయి. ఈ నిధులతో గ్రామాలలో చోటా మోటా రాజకీయ నాయకులే రోడ్డు పనులు చేయించారు. ఈ పనులను ఇష్టానుసారంగా నాసిరకంగా వేయడంతో ప్రజల నుండి విమర్శలు వెలువెత్తులున్నాయి. కొన్ని గ్రామాలలో నాసిరకంగా డస్టును ఉపయోగించి పనులు చేయడంతో రెండు నెలలకు అవి పగుళ్లు వచ్చిన సంఘటనలు ఉన్నాయి. దీంతో ప్రజల నుండి కాంట్రాక్టర్‌తో పాటు అధికారులపై దుమ్మెత్తి పోస్తున్నారు. పర్సంటేజీలపై ఉన్నంత శ్రద్ధ అభివృద్ధి పనులపై లేదని ప్రజలు మండిపడుతున్నారు. కొన్ని గ్రామాలలో వేసిన రోడ్డు రెండు నెలలకే బీటలు పారినప్పటికి అధికారులు కాంట్రాక్టర్‌కు బిల్లులు మంజూరు చేయడం గమనార్హం.

**ఏఈ నుండి ఈఈ వరకు కమీషన్‌లు ఇవ్వాల్సిందే..?**

వికారాబాద్‌లో ఏఈ నుండి ఈఈ వరకు కమీషన్‌లు ఇవ్వాల్సిందేనని కాంట్రాక్టర్లు బహిరంగంగా అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేసిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అధికారుల పర్సంటేజీల వ్యవహారంపై ఎన్నో సార్లు వివిధ పత్రికల్లో కథనాలు వచ్చినప్పటికి వారి తీరు మారలేదనే చెప్పవచ్చు. అధికారులు నెల నెల ప్రభుత్వం నుండి లక్షల జీతాలు తీసుకుంటూ పర్సంటేజ్‌లపై మక్కువ ఎందుకంటూ పలువురు వారిపై విమర్శలు వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా వికారాబాద్ పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ కార్యాలయంలోనే బహిరంగంగా పర్సంటేజ్‌లు తీసుకోవడం తీవ్ర విమర్శలు తావిస్తుంది. ఇందులో ఏఈకి 3 శాతం, డిప్యూటికి 2 శాతం, ఈఈకి 2 శాతం ఇలా టేబుళ్ల వారిగా వసూళ్లు చేస్తున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. కాంట్రాక్టర్లకు ఫైల్ ముందు సాగి బిల్లు రావాలంటే కనీసం 10 శాతం అధికారులకే ముట్ట చెప్పాలని పలువురు బహిరంగంగా చర్చించుకుంటున్నారు.

**ఈ కార్యాలయంపై కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టాలి..!**

వికారాబాద్ పంచాయతీ రాజ్ శాఖ ఇంజనీరింగ్ అధికారులు ప్రతి పనికి పర్సంటేజ్‌లు తీసుకోవడం వలన ప్రజాధనం వృధా అవుతుంది. ఈ వ్యవహారం పై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు. అధికారులు బాధ్యతగా పని చేస్తే పనులు కూడా నాణ్యతతో ఉంటాయని తెలుపుతున్నారు. ఇంజనీరింగ్ శాఖ అధికారులు బాధ్యత మరిచి కమీషన్‌లకు కుక్కర్తి పడడంతో ప్రభుత్వ నిధులు మట్టి పాలు అవుతున్నాయని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి గ్రామాలలో జరిగే అభివృద్ధి పనులకు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరుతున్నారు. అంతేకాకుండా నాసిరకం పనులకు కారకులవుతున్న అధికారులపై నిఘా పెట్టాలని తెలుపుతున్నారు.

# కీసర గుట్ట బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభం

● తొలి రోజు వైభవంగా – మహా శివరాత్రి జాతర



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ కీసర, మెజర్ న్యూస్ (ఫిబ్రవరి 24)ః తెలంగాణలో ప్రముఖ శైవ క్షేత్రంగా పేరుగాంచిన కీసర గుట్ట శ్రీ భవాని రామలింగేశ్వరస్వామి దేవస్థానంలో మహా శివరాత్రి జాతర బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య విఘ్నేశ్వర పూజతో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. తొలి రోజు పూజా కార్యక్రమాలను మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి నిర్వహించారు.

**భక్తి శ్రద్ధలతో వైభవంగా ఉత్సవాలు:**

ఈ సందర్భంగా అగ్ని ప్రతిష్టాపన, భేరీ పూజ, ధ్వజారోహణ, ద్వాత్రింశతి రాగాలాపన, నీరాజన, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం వంటి పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మల్లారెడ్డి ఆలయ మర్యాదలతో స్వాగతం పొంది, శ్రీ మూల విరాట్ రామలింగేశ్వర స్వామి ప్రత్యేక పూజలో పాల్గొన్నారు. ఆలయ చైర్మన్ తటాకం నారాయణ శర్మ ఎమ్మెల్యేను ఘనంగా సత్కరించి, వేదపండితుల చేత ఆశీర్వచనం చేయించారు. ఈ వేడుకల్లో ఆలయ ఈవో కట్ట సుధాకర్ రెడ్డి, కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి, పిఏసీఎస్ చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి,వైస్ చైర్మన్ పన్నాల బుచ్చి రెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యులు, ఫౌండర్ ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**అన్నదాన సేవలు చిరస్మరణీయం- ఎమ్మెల్యే మల్లారెడ్డి**

జాతర సందర్భంగా రెడ్డి అసోసియేషన్, ఆర్యవైశ్య నిత్య అన్నదాన సత్రం, వంశ రాజ్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భక్తులకు అన్నదానం చేయడం పుణ్యకార్యం. ఇలాంటి సేవలు అనితరసాధ్యం అని ప్రశంసించారు.

**బ్రహ్మోత్సవాల భద్రతకు కఠిన ఏర్పాట్లు ః రాచకొండ సీపీ సుదీర్ బాబు (ఐ.పీ.ఎస్)**

బ్రహ్మోత్సవాల భద్రతను రాచకొండ సీపీ సుదీర్ బాబు ఐపీఎస్ నేతృత్వంలో 1500 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. డీసీపీ పద్మజ, ఏసీపీ మహేష్ కుమార్ ఆధ్వర్యంలో 150 సీసీ కెమెరాలు, ప్రత్యేక కమాండ్ కంట్రోల్, షీ టీమ్స్ మోహరించాయి. డ్రోన్ పెట్రోలింగ్ ద్వారా అనుమానాస్పద వ్యక్తులను గుర్తించి భద్రతను పటిష్ఠం చేస్తున్నారు. భక్తులు డయల్ 100 లేదా రాచకొండ వాట్సాప్ 8712662111 ద్వారా అనుమానాస్పద విషయాలను తెలియజేయాలని అధికారులు సూచించారు.

**మార్చి 1వ తేదీ వరకు ఉత్సవాలు**

కీసర మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలు మార్చి 1వ తేదీ వరకు భక్తుల కోసం కొనసాగుతాయని ఆలయ అధికారులు తెలిపారు.




# మన ఊరు మనబడి బిల్లులు మంజూరు చేయాలంటూ ట్రైనీ కలెక్టర్‌కు వినతి...


ట్రైనీ కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24)ఃమన ఊరు మనబడి బిల్లులు వెంటనే మంజూరు చేయించాలంటూ సోమవారం దోమ మండల పరిధిలోని బొంపల్లి ప్రాథమిక పాఠశాలకు విచ్చేసిన ట్రైనీ కలెక్టర్ ఉమా హారతికి పరిగి నియోజకవర్గ వివిధ పాఠశాలల చైర్మన్‌లు, కాంట్రాక్టర్లు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రభుత్వం నిర్దేశించిన ప్రకారం పాఠశాల పనులు త్వరగా పూర్తి చేశామన్నారు. సంవత్సరాలు గడుస్తున్న బిల్లులు రాకపోవడంతో ఆర్థిక పరిస్థితి ఇబ్బందిగా మారిందన్నారు. వెంటనే స్పందించి బిల్లులు వచ్చేలా కృషి చేయాలని పేర్కొన్నారు. స్పందించిన ట్రైని కలెక్టర్ ఉమా హారతి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో అరవింద్, శేఖర్, వెంకటయ్య, వెంకటయ్య, సుధాకర్, చెన్నయ్, వెంకటయ్య, బాల్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పనిసరి

● మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్


పాండురంగయ్యను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు.

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24)ఃవిధుల్లో చేరిన నాటి నుంచి అహర్నిశలు కృషి చేసే ప్రభుత్వ ఉద్యోగి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని కుల్కచర్ల మండల విద్యాశాఖ అధికారి హబీబ్ అహ్మద్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని ఇప్పాయిపల్లి జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో విధులు నిర్వహించిన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పాండురంగయ్య పదవి విరమణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విధుల పట్ల నిబద్ధతో పనిచేశా రని, సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించి విద్యార్థులకు చక్కటి బోధన అందించారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పీఆర్టియు మండల అధ్యక్షులు రాఘవేందర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు నర్సింలు గౌడ్, ప్రధాన కార్యదర్శి బస్వరాజు, కుల్కచర్ల కేజీబీవీ ఎస్ఓ దేవి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, మండల నాయకులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కారు బైక్ ఢీ ఇద్దరికి తీవ్ర గాయాలు



మర్పల్లి మేజర్‌న్యూస్ '(ఫిబ్రవరి24)మర్పల్లి మండలలంఓని పట్లూర్ గ్రామ శివారులోఓ కారు,బైక్ ఢీ కొట్టడంతో ఇరువురి పరిష్థితి విషమంగా ఉంన్నట్లు గ్రాస్తులు తెలిపారు.మర్పల్లి మండలంలోని పట్లూర్ గ్రామానికి చెందిన మోషక్,తన బందువైనా ప్రభులుపెండ్లీ సంబంద విషయమై మొగ్గీ గుండ్ల గ్రాఆనికి వెళ్ళుతుండగా మండలంలోని భూచన్‌పల్లి గత్రామానికి చెందిన మాజీర్పంచ్ కుమారుడైనా రమేశ్ తన కారులోబుధేరా నుండి భూచన్‌పల్లి కి పస్తుండగా పట్లూర్ మలుపు వద్ద ఎదురేదురుగా వస్తున్న కారు బైకు ఢీకొట్టడంతో ఇరువురికి తీవ్ర గాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. మర్పల్లి పోలీసులు ఈమెరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లుతెలిసింది.

# శివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముస్తాబైన రాజరాజేశ్వరాలయం



మహేశ్వరం శివగంగా దేవాలయం

మహేశ్వరం, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి24): పద్మాకారంలో ఆలయం .. కింద గంగమ్మ మధ్యన రాజరాజేశ్వరి మాత అపైన త్రినేత్రుతుడు కోలువుదీరిన మహద్భుతమైన చోటు చుట్టూ పద్మరేకుల్లా 16 చిన్న చిన్న శివాలయాలు రావి, వేప, మేడిచేట్టు అల్లుకోని త్రివృక్షమై బాసిల్లుతున్న ప్రాంతం అదే మహేశ్వరంలో ని శ్రీశివగంగారాజరాజేశ్వర ఆలయం కాకతీయుల కాలంలో నిర్మితమైన ఆలయం దినాదినాభివృద్ధిచెందుతూ భక్తులకు కొంగుబంగారమైన అలలారుతుంది. ఈ కోవేళ మహేశ్వరం . గడిచుట్టూ ఆర్చిలతో పాటు మధ్యలో వున్నకోలను అద్భుతంగా నిర్మించారు.

★ఆలయ చరిత్ర : తానీషా నవాబుల వద్ద పనిచేసిన అక్కన్నమాదన్నలు 1672లో వారి పర్యటనలో బాగంగా శితిలావ్యవస్థలో వున ఈ ఆలయాన్ని పునరుద్దరించారు. అప్పటి రాజదాని గోల్కొండ కోటకు పశ్చిమ భాగాన 37 కిలోమిటర్ల దూరంలో ఈ దేవాలయం ఉన్నది. శంషాబాద్ మండలంలోని చిన్నగొల్కొండ, పెద్దగొల్కొండ గ్రామాల మీదుగా అక్కన్నమాదన్నలు ఇక్కడికి చెరుకునే వారు. మహేశ్వరం శివగంగాలయంతో పాటు సమీపంలో కొదండరామస్వామి ఆలయం శివగంగా పుష్కరిణిని విష్ణుభగవాన్ ఆంజనేయస్వామి ఆలయాలను సైతం అక్కన్నమాదన్నలు పునర్మించినట్లు ప్రతితి. 8 ఎళ్ళకాలంలో పూర్తియినట్లు చరిత్రచెబుతుంది. 1677 లో ఈ ఆలయం పునర్మ్రిర్మాణంలో వున్నప్పుడు శ్శైలం దర్శనానికి వె ళ్లిన చత్రపతి శివాజీ కుడా రాజరాజేశ్వరస్వామి ని దర్శించుకోని వెల్ళినట్లు చరిత్రకారులు చెపుతున్నారు. 1687 లో హౌరంగాజేబు దాడిలో గుడి ధ్వసమైనట్లు చెపుతుంటారు.

★ మహేశ్వరం పేరు పెట్టడానికి కారణం

కాకతీయుల కాలంలో రాజరాజేశ్వరిస్వామి ఆలయం నెలకొల్పడంతో ఆ గ్రామానికి మహేశ్వరం అని పెరు వచ్చింది. శివగంగాలో కోలువుదిరిన ఈ ఆలయం సందర్శకులను ఇట్టే ఆకట్టుకుంటుంది. ఈ ఆలయ నిర్మాణం పద్మాకారంలో వుంటుంది. దిని చుట్టూ 16 చిన్న ఆలయాలు శ్రీహరిహరేశ్వరుడు , శ్రీ మల్లీశ్వరుడు, శ్రీ అవిముక్తేశ్వరుడు, శ్రీ అఘోరే శ్వరుడు, శ్రీ అమరేశ్వరుడు, శ్రీ అమృతేశ్వరుడు, శ్రీ గంగాదేశ్వరుడు, శ్రీ ఇష్టకామేశ్వరుడు, శ్రీ ముఖేశ్వర్వడు, శ్రీ శ్రీకాళస్తిశ్వరుడు, శ్రీ ఎకాంబేశ్వరుడు, శ్రీ మణికర్ణికేశ్వరుడు, శ్రీ మహనందిశ్వరుడు, శ్రీ అమరావతిశ్వరుడు, శ్రీ కాశీపతిశీడు, శ్రీ మంగళగౌరిశ్వరుడు ఆలయాలు పదరేకుల్లా వుంటాయి. ఆలయంలోని అష్టదిశలుగా నిర్మించడం విశేషం. సహజంగా శివుడి తలపై గంగావుంటుంది. ఇక్కడ మాత్రం గంగాలో శివుడు వుండటంతో క్రింది బాగంలో రాజరాజేశ్వరి దేవి విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఈ శివగంగాలో స్నానం అచరిస్తే వారి దోషాలు పోతాయని వారి నమ్మకం.

★మహత్యం త్రివృక్షం :

ఆలయం ముందున్న చెట్టుకు ఒక చరిత్రవుంది. రాగి, వేప, మేడిచెట్టు ఒకే చోట పెరగడంతో దిన్ని త్రివృక్షచెట్టుగా పిలుస్తారు. సంతానం కాని వారు ఈ చెట్లకు కొత్తకోబ్బరికాయ కడితే సంతానం కలుగుతుందని ఒక నమ్మకం. ఈ వృక్షం క్రిందనే నాగేంద్రాలయం వున్నది.

★చరిత్రకు నిలువుటద్దం గడికోట :

కాకతీయుల కాలం నాటి చరిత్రకు నిలువుటద్దంగా ఆలయం ప్రక్కనే గడికోట నిర్మాణం నేటికి నిలిచివున్నది. కొంత శిథిలావ్యవస్థకు చేరినప్పటికి కోటలోని కట్టడాలు నేటికి సందర్శకులను ఆకట్టుకుంటున్నాయి. గడికోట చుట్టూ ఆర్చిలతోపాటు మధ్యలో ఉన్న కోలను అద్భుతంగా నిర్మించారు.

## మంగళవారం నుండి శనివారం వరకు బ్రహ్మోత్సవాలు

★ఉత్సవా కార్యక్రమాలు 25నుండి 1 వరకు

శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకోని ప్రత్యేకంగా 25న మంగళవారం గణపతి పూజ, పుణ్యాహవచనం, ద్వజారోహణ పూజలతో బ్రహ్మోత్సవాలు లాంచనంగా ప్రారంభమవుతాయి. 26న బుధవారం మహాశివరాత్రి పర్వదినం ఉపవాస దిక్షలు, రాజరాజేశ్వర స్వామి ఏకదశ రుద్రాభిషేకం, అమ్మవారికి కుంకుమార్చన , సహస్ర నామార్చన బిల్వార్చన, మం త్రపుష్పాము, మంగళహారతి, తీర్థ ప్రసాద ములు రాత్రికి సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. 27న గురువారం స్వామి వారికి రుద్రా భిషేకం,అమ్మవారికి కుంకు మార్చన , రాత్రకి శివపార్వతుల కళ్యా ణోత్సవం,28న శుక్రవారం రుద్రహోమం, రథోస్థవం ఊరేగింపు 1న శనివారం సాముహిక లలితా సహస్ర పరాయణం, దోపోత్సవం వంటి కార్యక్రమాలతో మహోత్సవాలతో ముగుస్తాయి



కొలువుదీరిన పరమశివుడు

## భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నాం

### ఆలయ కమిటి ఛైర్మన్- అల్లే కుమార్



శివరాత్రిబ్రహ్మోత్సవాలకు ఆలయాన్ని విద్యుత్ కాంతులతో ముస్తాబుచేశామని, బ్రహ్మోత్స వాలలో బాగంగా అనేక రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అనేక మంది కళాకారులతో భజన గీతాలు ఏర్పాటుచేయనున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సకల సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. భక్తులకు ప్రతి రోజు అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు.

## కొలిచిన వారికి కొంగు బంగారం

### బీజేపీ నాయకులు –పోతర్ల సుదర్శన్ యాదవ్



శిగంగ రాజారాజేశ్వర స్వామి వారిని కొలిచిన వారికి కొంగు బంగారం అవుతుందని ,సంస్కృతి సంప్రదాయాలకు దేవాలయాలు నిలువటద్దంగా నిలుస్తున్నాయని దేవాలయాలను సందర్శించడం వలన మనస్సుకు ప్రశాంతత కలుగుంది. మహాశివరాత్రి రోజున భక్తులు ఉపవాస దిక్ష చేసిన వారు జాగరణ కోరకు శివాలయాలకు వెళ్లడం ప్రతితి. అందులో శివగంగా రాజరాజేశ్వరి ఆలయంలో ప్రత్యేక సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించటం వలన భక్తులు ఎక్కువగా వస్తుంటారు.

# కల్వార్టు పనులకు మోక్షం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24):శ్రీరామ కాలనీ ఎర్రకుంట నాలా కల్వర్టు పనులకు నేడు మోక్షం లభించిందని జల్ పల్లి మున్సిపల్ కౌన్సిలర్లు కే లక్ష్మీనారాయణ, పల్లపు శంకర్ అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ ఎర్రకుంట సమీపంలో డ్రైనేజీ మురుగునీటీ కల్వర్టు పనులకు మున్సిపల్ సాధారణ నిధుల కింద మంజూరైన 5లక్షల వ్యయంతో మున్సిపల్ అధికారులు, సిబ్బందితో కలిసి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. శ్రీరామ కాలనీ ప్రధాన ప్రవేశ రహదారి అయినా ఎర్రకుంట సమీపంలో కల్వర్టు పూర్తిగా దెబ్బతిని, అటు వాహనదారులకు ప్రయాణికుల రాకపోకలకు ఎంతో ఇబ్బందికరంగా మారిందన్నారు. నేడు ఆ పనులకు మోక్షం లభించిందని, కల్వర్ట్ పనులు పూర్తయితే, శ్రీరామ కాలనీలో వాహనాలకు, ప్రజల ప్రయాణానికి ప్రవేశ మార్గం సులువుగా మారుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారి రతన్, సిబ్బంది కుమార్, స్థానికులు శ్రీహరి, మురళి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరాములుకు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపిన షేర్ సింగ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24):మహేశ్వరం నియోజకవర్గం బిజెపి కార్యవర్గ సభ్యులు అందేలా శ్రీరాములు యాదవ్ పెళ్లిరోజు సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ బిజెపి నాయకులు షేర్ సింగ్ యోగి అందేల శ్రీరాములు నివాసంలో అయనను మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించి, కేక్ కట్ చేసి, పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా షేర్ సింగ్ మాట్లాడుతూ. మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జ్ అందేలా శ్రీరాములు యాదవ్ ప్రజల క్షేమం కోసం నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. రాబోయే రోజులలో మహేశ్వరం నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా శ్రీరాములు యాదవ్ ను గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సునీల్, నరహరి, మనోజ్, గురు తదితరులు పాల్గొన్నారు.

## సీతారాంపేట్ జర్నలిస్టు కాలనీలోని సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేత



మంచాల, మేజర్ న్యూస్,( ఫిబ్రవరి 24) : నియోజకవర్గంలోని జర్నలిస్టులందరికీ అండగా నిలుస్తానని ఇబ్రహీంపట్నం నియోజకవర్గం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అన్నారు.సోమవారం నియోజకవర్గంలోని మంచాల మండలం పరిధిలోని సీతారాంపేట్ జర్నలిస్ట్ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని ఆయన నివాసంలో కలిసి జర్నలిస్ట్ లు వినతి పత్రం అందజేశారు.సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్ట్ కాలనీ సమస్యలు అన్ని పరిష్కరిస్తామని జర్నలిస్ట్ లకు హామీ ఇచ్చారు.అనంతరం కాలనీ లో కరెంట్, మంచి నీరు ఇతర సమస్యల గురించి జర్నలిస్టులు ఎమ్మెల్యేతో చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ లు ఆర్.కె.కృష్ణ, పల్లటి జగన్, చెరుకూరి మల్లేష్, పాండురంగారెడ్డి, హనుమంతు సుదర్శన్, అల్లంపల్లి సురేష్ పాల్గొన్నారు.

# కరాటేలో విద్యార్థుల ప్రతిభ



జిల్లేడు చౌదరి గూడ,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి): కొందుర్గు మండల కేంద్రంలోని జీఎం గార్డెన్లో సోమవారం నిర్వహించిన న్యూ మాంక్స్ కుంపు%డ% కరాటే టోర్నమెంట్ పోటీల్లో చౌదరి గూడ మండలంలోని పలు పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పోటీల్లో దక్ష పాఠశాల విద్యార్థులు శివానంద్, సిద్దార్థ మొదటి బహుమతి సాధించారు. రాజావర్ధన్,శ్రీనిధి రెండవ స్థానం పొందారు. విద్యార్థులను దక్ష పాఠశాల






కరస్పాండెంట్ రమేష్, ప్రిన్సిపాల్ విష్ణు కాంత్ అభినం దించారు. ఎదిర ఉన్నత పాఠ శాల విద్యార్థులు హర్ష వర్దన్ కటాస్ విభాగంలో మొదటి బహుమతి సాధిం చారు. ప్రధా నో పాధ్యాయుడు కిరణ్ కుమార్ అభినం దించారు.ఇంద్ర నగర్ ఉన్నత పాఠ శాల విద్యార్తినులు ప్రణవి ,మానస కటా స్ విభాగంలో రెండో స్థానం పొందారు. కార్య క్రమంలో మాస్టర్లు నక్క బాల్ రాజ్, రమేష్, రాజేష్ పటేల్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి నెల పిల్లల ఎత్తు,బరువు తప్పకుండా తీయాలి

- పిల్లలు ఎక్కువ నమోదు అయ్యేలా చుడాలి
- సమయపాలన తప్పకుండా పాటించాలి
- అంగన్‌వాడీ మండల సూపర్‌వైజర్ సునీత



పెద్దేముల్ మండల బండమీదిపల్లి అంగన్‌వాడీ కేంద్రంను తనికి చేస్తున్న అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సునిత.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 24)ః అంగన్‌వాడీ కేంద్రాలల్లో ప్రతి నెల పిల్లల ఎత్తు - బరువులు తప్పకుండా తీయాలని,పిల్లలు కేంద్రాలల్లో ఎక్కువ నమోదు అయ్యేలా చుడాలని సెంటర్‌లల్లో పాత స్టాక్ ఏది ఉండరాదని ... బెనిఫిచర్‌కు ప్రతి నెల సరైన సమయంలో సరుకులు అందేల చుడాలని ... మెను ప్రకారం వంట చేయాలని ... ప్రతి ఒక్కరు సమయపాలన పాటించాలని పెద్దేముల్ మండల అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సునిత అన్నారు. సోమవారం పెద్దేముల్ మండల బండమీదిపల్లి కేంద్రంను ఆమె తనీఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... అంగన్‌వాడీ కేంద్రాలల్లో అంగన్‌వాడీ ఆయలు సమయపాలన పాటించాలని, ఎవరైన పిర్యాదు చేసిన, సరుకులు అందటం లేదని సమాచారం వచ్చిన ఆ సెంటర్ టీచర్‌ల పై చర్యలు తప్పవన్నారు.కొన్ని కేంద్రాలల్లో పిల్లల బరువులు, ఎత్తులు సక్రమంగా తీయడం లేదన్న ఆరోపనలు కూడ వస్తున్నాయి.ముఖ్యంగా అంగన్‌వాడీ టీచర్‌లు అనుమతి లేకుండా కేంద్రాలను వదిలి వెళ్లడం జరుగుతుందని, ఎక్కడికి వెళ్లిన మండల సుప్రవైజర్ లేదా, సీడీపీఓ అనుమతి తప్పకుండా ఉండాలన్నారు.ప్రతి రోజు పిల్లల సంఖ్య తప్పకుండా ఉండాలని, నామ మాత్రంగా పిల్లలు ఉంటే ఉన్నతాధికారులకు పిర్యాదు చేయడం జరుగుతుందన్నారు.

# అనుమానస్పదంగా మహిళ మృతి....!

- వృద్దురాలి వద్ద బంగారం దొంగిలించి హత్య చేసి బావిలో వేశారని గ్రామస్థుల ఆరోపణ
- మహిళ మృతి కేసును రెండు రోజుల్లో చేదిస్తాం
- డీఎస్పీ,సీఐ,ఎస్ఐల వెల్లడి



రోధిస్తున్న బంధువులు.

మర్పల్లి,మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24)ః మర్పల్లి మండ లంలోని కొటమర్పల్లి గ్రామంలో సోమ వారం అనుమానస్పదంగా ఓ మహిళా బావిలో పడి మృతి చెందినట్లు డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి,మొమిన్‌పెట్ సి.ఐ నీన్‌కుమార్,ఎస్ఐ సురేశ్‌లు తెలిపారు.మహిళ మృతి కేసును రెండు రోజుల్లో కేసు చేదిస్తామని వారు తెలిపారు. మర్పల్లి మండలంలోని కోటమర్పల్లి గ్రామానికి చెందిన తోక వినోదమ్మ(65) కొన్ని రోజులుగా కూతుర్ల వద్ద, కొన్ని



మహిళ మృతదేహం.

రోజులు తన ఇంటిలో ఉంటూ రోజులు కాలం గడుతూ ఉండేది, అలాగే ఆదివారం తన స్వంత ఇంట్లో ఒంటరిగా ఉన్న వినోదమ్మను గమనించిన కొందరు గుర్తు తెలియనీ దుండగులు ఆమె వద్ద ఉన్న బంగారు గుండ్లను తస్కరిస్తూ ఉండగా ఆమే గుర్తించింద నే అనుమానంతో హత్యచేసి బావిలో పడవేసిననట్లు గ్రామస్థులు కొందరు తెలిపారు.ఈ విషయయమై వికారాబాద్ డియస్పీ శ్రీనీవాస్‌రెడ్డి,సి.ఐ నవీన్‌కుమార్,ఎస్ఐ సురేశ్‌లు పోలీస్ డాగ్‌స్వాడ్‌లను పిలిపించగా వాటర్ అడ్డు రావడంతో డాగ్‌స్వాడ్ గుర్తించలేక పోయాయనీ అతి త్వరలో నింధితులను గుర్తిస్తామనీ పోలీస్ అధికారులు తెలిపారు.వెంటనే నిందితులను అరెస్టు చేయాలని మాజీసర్పంచ్ విజయలక్ష్మీ రాచయ్య, క్రిష్టారెడ్డి, రఘుపతిరెడ్డిలు డిమాండ్ చేశారు.నింధితులు ఎంతటి వార్నైనా 24 గంటలలో అరెస్ట్ చేయాలనీ వారు డిమాండ్ చేశారు.

## మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో

# విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన...

కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24)ః మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ స్వచ్ఛంద ఆధ్వర్యంలో సోమవారం బడికి వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులకు పిల్లలతో ఏ విధంగా ఉండాలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడుతూ.. క్రమశిక్షణతో కూడిన విద్య అభ్యసించడం, బాల్యవివాహాలు రూపుమాపే విధంగా ప్రతి ఒక్కరి బాధ్యత, ఆరోగ్యంగా ఉండడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు ప్రతి అవకాశాలు కల్పించే విధంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు విధిని పరిశిస్తే బాగుంటుందని తెలియజేశారు. అంతేకాకుండా విద్యార్థులకు మొబైల్ ను దూరంగా ఉంచి తల్లిదండ్రులు మద్యానికి దూరంగా ఉండాలని చెప్పారు. అదేవిధంగా ఎండాకాలం దృశ పిల్లలకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో బాలికల పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు జైపాల్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి భాస్కర్ గౌడ్, మాజీ సర్పంచ్ జోగు వెంకటయ్య గౌడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాధికారి వెంకటయ్య, ఏఎంసి డైరెక్టర్ తమ్మలి రామచంద్రయ్య, టిఆర్ఎస్ మండల నాయకులు నాగని



అవగాహన కల్పించి బహుమతులు ప్రధానం చేస్తున్న మ్యాజిక్ బస్సు సిబ్బంది.

బిచ్చయ్య, ఎస్ఎంసి చైర్మన్ రాజమ్మ, రాజక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, అంగన్వాడీ టీచర్ పద్మ, ఆశ వర్కర్స్ స్వరూప, సునీత మ్యాజిక్ బస్సు సిబ్బంది సీనియర్ ఏఈ నరసింహులు గౌడ్, ఏఈ కృష్ణ, వెంకటయ్య ఎల్ఎఐ నరేష్, నర్సింలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై అవగాహన....



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో రామకృష్ణ నాయక్ పేర్కొన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోని అనంతసాగర్ లో లబ్ధిదారులకు, ఇండ్ల నిర్మాణ మే లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అనంతసాగర్ గ్రామానికి 163 ఇండ్లు మంజూరైనట్లు తెలిపారు. అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ డిఈఈ వక్రం బాబా, ఏఈ సందాని, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ లబ్ధిదారులు, మేస్త్రీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## యువత స్వయం ఉపాధి ఎంచుకొని వ్యాపార రంగంలోకి ప్రవేశించడం హర్షనీయం

- మేడ్చల్ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్




ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 24): ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా యువత స్వయం ఉపాధి ఎంచుకొని వ్యాపార రంగంలోకి ప్రవేశించడం హర్షనీయమని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జీ తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ కొండాపూర్ రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్‌వీఎం ఫుడ్ కోర్ట్‌ను ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ యువత స్వయం ఉపాధిని ఎంచుకోవడం ద్వారా తన సొంత కాళ్లపై తాము నిలబడడంతో పాటు మరికొందరికి ఉపాధి కల్పించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఘట్‌కేసర్ మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ బిబ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్‌గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి మామిళ్ల ముత్యాలు యాదవ్, బర్ల రాధాకృష్ణ ముదిరాజ్, ఎఫ్ఎస్‌సి ఎస్ మాజీ చైర్మన్ సార శ్రీనివాస్‌గౌడ్, ఫుడ్ కోర్ట్ యాజమాని సార శ్రీనివాస్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో ఒక్క పిర్యాదు...

- ఎంపీడీఓ జర్నప్ప




పెద్దేముల్ ప్రజా వాణిలో పాల్గోన్న అధికారులు.

పెద్దేముల్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 24)ః సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజా వాణి కార్యక్రమంలో ఒక్క పిర్యాదు వచ్చిందని ఎంపీడీఓ జర్నప్ప, ఎంపీఓ రతన్‌సింగ్ అన్నారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన ప్రజా వాణిలో మండల పరిషత్, విద్యుత్, ఉపాధి హమి,ఐకేపీతో పాటు తదితరులు పాల్గోన్నారు.ఉదయం 10.30 నిమిషాల నుండి మధ్యాహ్నం 1గంట వరకు జరుగు ప్రజా వాణి కార్యక్రమంకు అందరు తప్పకుండా సమయపాలనతో పాటు హజరుకావాలని అధికారులు సూచించారు. పెద్దేముల్ గ్రామానికి చెందిన రైతు నర్సిములు తన పోలంలో కరెంటు వైర్లు వ్రేలాడుతున్నాయని, దీంతో ప్రమాదం ఉన్నందున వెంటనే వైర్లు బాగుచేయాలని రైతు ప్రజా వాణీలో పిర్యాదు చేయగా, వెంటనే విద్యుత్ అధికారులకు తెలియచేయడం జరుగుతుందని ఎంపీఓ తెలియచేశారు ..ముఖ్యంగా అన్ని శాఖల అధికారులు తప్పకుండా హజరయ్యేల చుడాలని పలువురు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రతన్‌సింగ్, ఉపాధి హమి పీఓ నర్సిములు, విద్యుత్ లైన్ ఇన్స్‌పెక్టర్ మోహన్ ,షేక్ ఉసేన్‌తో పాటు తదితరులు పాల్గోన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేసిన ట్రాక్టర్ల పై కేసు నమోదు



దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24)ః నిబంధనకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక తరలించిన ట్రాక్టర్లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ ఆనంద్ కుమార్ తెలిపారు. దోమ మండల తాహశీల్దార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు దిర్సంపల్లి గ్రామంలో అనుమతులు ఒకచోట తీసుకొని మరొకచోటకు ఇసుక అక్రమ రవాణాకు పాల్పడిన వాహనాలను పట్టుకొని సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ ఐ ఆనంద్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ అక్రమ ఇసుక రవాణాకు పాల్పడితే చట్ట పరమైన చర్యలతో పాటు కేసు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఇసుక తరలింపు కోసం అనుమతులు తప్పనిసరి తీసుకోవాలని అన్నారు.

# ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలి...

- జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్
- ప్రజావాణికి 109 ఫిర్యాదులు
- ప్రజావాణిలో పాల్గొని సెల్ ఫోన్‌లలో బీజీ బీజీగా గడిపిన జిల్లా అధికారులు


ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న అడిషనల్ కలెక్టర్లు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 24):ప్రజా ఫిర్యాదులను పెండింగ్‌లో ఉంచకుండా సత్వరమే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ అధికారులను ఆదేశించారు.సోమవారం కలెక్టరేట్‌లోని సమావే శము హాలు నందు ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలు 109 ఫిర్యాదులను స్వీకరించా రు. వాటి లో ధరణికి సంబంధించిన భూ సమస్యలు, ఆసరా పెన్షన్లు , ఇరిగేషన్ , భూ సర్వే ఇతర సమస్యలకు సంబంధించి ధరఖాస్తులు వచ్చాయని తెలిపారు. మండ లాలకు సంబంధించిన పలు గ్రామాల ప్రజలు ఇచ్చిన భూ సమస్యలపై ఫిర్యాదు లను పరిశీలించారు.ఆన్‌లైన్ రికార్డు చెక్ చేసి, ఫీల్డ్ వెరిఫికేషన్ పూర్తి చేసి రిపోర్ట్ పంపించాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ఫిర్యాదులను పెండింగ్ ఉంచకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఆదేశించారు. భూ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను సంబంధిత అధికారులకు పంపి పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్,వికారాబాద్ ఆర్డీఓ వాసుచంద్ర,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**★ప్రజావాణిలో పాల్గొని సెల్ ఫోన్‌లలో బీజీ బీజీగా గడిపిన జిల్లా అధికారులు.......**

ఒక వైపు ప్రజావాణిలో ఫిర్యాదు చేయడానికి పలు సమస్యలతో జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు తరలివచ్చారు.వారి సమస్యలను జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యానాయక్,సుధీర్,వికారాబాద్ ఆర్డీఓ వాసుచంద్రలు ఒక్కో రైతుతో మాట్లాడి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారు.మరో వైపు ప్రజావాణి కార్యక్రమానికి వచ్చిన జిల్లా అధికారులు తమకు ప్రజా సమస్యలపై ఎలాంటి పట్టింపు లేనట్లుగా సెల్‌ఫోన్‌లలో బీజీ బీజీగా గడుపుతూ కాలం వెళ్లదీశారు.ప్రజ సమస్యలు వినకుండా సెల్‌ఫోన్‌లలో బీజీగా ఉన్న పలువురు జిల్లా అధికారులపై విమర్శలు వచ్చాయి.కొంత మంది జిల్లా అధికారులు ప్రతి సోమవారం నిర్వహిం చే ప్రజావాణికి తప్పనిసరై హాజరై కాలక్షేపం చేస్తున్నారు.


సెల్‌ఫోన్‌లలో బీజీ బీజీగా గడుపుడుతున్న జిల్లా అధికారులు.

# అభివృద్ధి పనులకు శ్రీకారం

- 50 లక్షల వ్యయంతో సిసి, బీటి రోడ్లను ప్రారంభించిన మాజీ కౌన్సిలర్

జల్ పల్లి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24):జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు స్థానిక 18 వ వార్డు మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ. జల్ పల్లి మున్సిపాలిటీ, శ్రీరామ కాలనీ ప్రభుత్వ పాఠశాల నుండి విద్యా భారతి స్కూల్ వరకు గతంలో శంకుస్థాపన చేసిన 50 లక్షల వ్యయంతో హెచ్ఎండిఏ నిధులతో కూడిన సీసీ, బీటి రోడ్డు పనులను జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్, 17వ వార్డు మాజీ కౌన్సిలర్ ప్రశాంతి శ్రీధర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రవికుమార్‌లతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ. శ్రీరామ కాలనీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంతో అనేక అభివృద్ధి పనులు చేపట్టామని, రాజకీయం శాశ్వతం కాదని, నిరంతరం ప్రజల క్షేమం కోరుకునేలా అభివృద్ధి



పనులకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకటేష్, ఆంజనేయులు, రమేష్, శివ, కాలనీ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# 41వ రోజుల బ్రహ్మ చర్య శివ దీక్షలు విరమణ


శివ స్వాములు దీక్ష విరమణ.

బాలాపూర్ మేజర్ న్యూస్( ఫిబ్రవరి 24): మహేశ్వరం నియోజకవర్గం మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో జిల్లెలగూడ కమలా నెహ్రూ నగర్ కాలనీ శ్రీ శ్రీ ముత్యాలమ్మ దేవాలయ ప్రాంగణంలో శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం దగ్గర 41వ రోజుల బ్రహ్మచర్య శివదీక్షను పూర్తిచేసుకుని జ్యోతిర్ముడి కట్టుకొని శివ స్వాములు స్వయంభు జ్యోతిర్లింగ శ్రీశైలం క్షేత్ర మూలవిరాట్ శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున స్వామి దర్శనార్థం బయలుదేరారు. ఈ సందర్భంగా తాజా మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ కుమార్ యాదవ్ సుమారు 30 మంది శివదీక్ష స్వాములను శాలువాలతో సన్మానించి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అక్కడే శివ స్వాములు నిర్వహించిన మల్లికార్జున స్వామి వారి జ్యోతిర్లింగ పడిపూజ లో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీ కార్పొరేటర్ గడ్డమీది రేఖ లక్ష్మణ్ ముదిరాజ్ దంపతులు తెలంగాణ ఉద్యమకారుడు కాంటెస్టెడ్ కార్పొరేటర్ బొమ్మకంటి దయానంద్ ముదిరాజ్ జిల్లెలగూడ శ్రీ మత్స్య వెంకటేశ్వర స్వామి దేవాలయం మాజీ డైరెక్టర్ సీనియర్ శివ గురుస్వామి బొమ్మరబోయిన యాదగిరి ముదిరాజ్, జిల్లెల గూడ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అలగోని కుమార్ ముదిరాజ్, శివదీక్ష గురుస్వాములు మేకల కృష్ణ ముదిరాజ్, దారుణ శివశంకర్, నేత శ్రీరాములు, చంద్రయ్య ముదిరాజ్, వనం సాయికిరణ్ ముదిరాజ్, ఉత్తేవర్ శంకర్ నాయక్, శ్రీరాములు, వెంకటేష్ ముదిరాజ్,ఏర్పుల శివ ముదిరాజ్, స్థానిక నాయకులు మెరుగు ముత్తయ్య ముదిరాజ్, రాధాకృష్ణ ముదిరాజ్, మొండి మల్లేష్ మరియు శివా దీక్ష స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# పల్గుట్ట, కందవాడలను చేవెళ్ల మున్సిపాలిటీలో కలుపొద్దు


జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు, గ్రామస్తులు

చేవెళ్ల, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి 24): చేవెళ్ల మున్సిపాలిటీలో పల్గుట్ట, కందవాడ గ్రామపంచాయతీలను మున్సిపాలిటీలో కలపొద్దని గ్రామస్తులు సోమవారం జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా మాజీ సర్పంచ్ నర్సింలు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, మల్‌రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.... తమ గ్రామపంచాయతీలను చేవెళ్ల మున్సిపాలి టీలో కలుపొద్దని జిల్లా కలెక్టర్‌తో పాటు రాష్ట్ర మున్సిపాల్ కమిషనర్, పంచాయతీరాజ్ కమిషనర్‌ను సైతం కలిశామన్నారు. పల్గుట్ట, కందవాడ గ్రామాల ప్రజల అభిప్రాయం మేరకు ఉన్నతాధికారులను కలిసి వినతి పత్రం అందించా మన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు సుధాకర్‌రెడ్డి, రవీందర్, మల్లేష్, అరుణ్‌కుమార్, సత్తయ్య, కుమార్, మధుసూదన్‌రెడ్డి, శ్రీశైలం, వెంకటేశ్, కిరణ్‌రెడ్డి, నర్సింలు ఉన్నారు.

# పోలెపల్లి ఎల్లమ్మ దేవతను దర్శించుకున్న స్పీకర్


ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

కొడంగల్ /బొంరాస్‌పేట్, ఫిబ్రవరి 24 (మేజర్ న్యూస్): భక్తుల ఇలవేల్పుగా, కొలిచిన వారికి కొంగు బంగారంగా వెలుగొందుతున్న పోలెపల్లి ఎల్లమ్మ దేవతను స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ దర్శించుకున్నారు. సోమవారం కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండలం పోలెపల్లిలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ స్పీకర్‌ను శాలువాలతో సన్మానించారు. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, ఆలయ మేనేజర్ రాజేందర్‌రెడ్డి, చైర్మన్ జయరాములు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మార్చి 3 నుంచి ఇంటర్ పరీక్షలు

- మార్చి 25 వరకు కొనసాగింపు
- జిల్లాలో 150 పరీక్ష కేంద్రాల ఏర్పాటు
- 1,26,423 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నారు


సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్( ఫిబ్రవరి 24): ఇంటర్మీడియట్ పరీక్షలు మార్చి 3 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో, జిల్లా కో–ఆర్డినేషన్ అధికారుల సమావేశం సోమవారం కలెక్టరేట్‌లో జరిగింది. ఈ సమావేశంలో అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.ఇంటర్ పరీక్షలు మార్చి 5 నుంచి 25 వరకు కొనసాగనున్నాయి. మేడ్చల్ జిల్లాలో మొత్తం 150 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఫస్ట్ ఇయర్‌కు 64,107 మంది విద్యార్థులు, సెకండియర్‌కు 62,316 మంది విద్యార్థులు హాజరుకానున్నారు.పరీక్షల నిర్వహణను సజావుగా కొనసాగించేందుకు జిల్లా అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఇందులో భాగంగా, నాలుగు ఫ్లైయింగ్ స్కాడ్స్, ఐదు సిట్టింగ్ స్కాడ్స్ టీమ్స్ ఏర్పాటయ్యాయి.

# జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా సంతోష్ రాజు



బంటారం మేజర్ న్యూస్(ఫిబ్రవరి 24): వికారాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా బంట్వారం మాజీ మాజీ జెడ్పిటిసి సంతోష్ రాజును నియమించారు. ఈ మేరకు సోమవారం గాంధీ భవన్‌లో రాష్ట్ర అధ్యక్షురాలు సునీతా రావు చేతుల మీదుగా నియమాక పత్రం అందుకున్నారు. మారుమూల గ్రామానికి చెందిన తనను గుర్తించి ఇంతటి బాధ్యతను అప్పగించినందుకు జిల్లా మహిళా విభాగం తరపున సంతోష్ రాజ్ పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# యాలాల తహసీల్దార్ కార్యాలయంలో పోస్టులు ఖాళీ

- సకాలంలో ప్రజలకు అందని రెవెన్యూ సేవలు



సమావేశంలో మాట్లాడుతున్న కెవి పిఎస్ జిల్లా కార్యదర్శి మల్కయ్య

యాలాల మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24)ః యాలాల మండల కేంద్రంలో కేవీపీస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మాట్లాడుతూ.. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నెలల తరబడి పోస్టుల భర్తీకి నోచుకోవడం లేదు.దీంతో పాలన ప్రజలను విస్తుగొలుపుతోంది. సిబ్బంది లేక ప్రజలు రైతులు విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ పనిచేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ నరేష్ గౌడ్ ను ఇటీవలే హైదరాబాద్ బదిలీ చేశారు.ఆస్థానంలో ఎవరు లేకపోవడంతో ప్రజలకు సకాలంలో సేవలందడంలేదు.మరోవైపు కార్యాలయంలో సిబ్బంది కొరత కూడా పీడిస్తోంది. ముఖ్యంగా రైతులు విరసత్,పట్టా మార్పులు,సర్టిఫికెట్ల తదితర సమస్యల పట్ల రోజులు తరబడి ప్రజలు తిరగాల్సి వస్తుంది. ఈ తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్,సీనియర్ అసిస్టెంట్,గిర్ధవర్, మండల సర్వేయర్, కంప్యూటర్ ఆపరేటర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయి.ప్రస్తుతం తహసీల్దార్, ఒక ఆర్ఐ,కొంతమంది సిబ్బంది.మాత్రమే ఉన్నారు. పూర్తిస్థాయిలో సిబ్బంది లేకపోవడం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుంది పోస్టు ఖాళీ అయి నెలలు గడుస్తున్నా,ఆ స్థానాన్ని భర్తీ చేయలేదు.నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదు.ప్రస్తుతం పనిచేస్తున్న వీఆర్ఓలకు అదనపు గ్రామాలు కేటాయించడంతో వారికి పని ఒత్తిడి అధికమవుతోంది.ముఖ్యంగా సర్వేయర్ పోస్టు కూడా ఖాళీగా ఉంది.దీంతో సర్వే పనులు మందకొడిగా సాగుతున్నాయన్న విమర్శలున్నాయి. కార్యాలయంలో పనిచేసే ముఖ్యమైన పోస్టులు ఖాళీగా ఉన్నాయి.అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సూపరిడెంట్ పోస్ట్ కూడా ఖాళీగానే ఉంది.విషయంలో జిల్లా కలెక్టర్ తక్షణమే స్పందించి రెవెన్యూ,మండల పరిషత్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న పోస్టులన్నీ వెంటనే భర్త చేయాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీస్) జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.భర్తీ చేయని పక్షంలో కెవిపిఎస్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు,కార్యాలయంలో ప్రధానమైన అధికారులు లేకపోవడంతో ప్రజలు రైతులు విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కార్యాలయానికి వెళ్తే తమ సమస్య ఎవరికి చెప్పుకోవాలో కూడా తెలియడం లేదంటున్నారు.ప్రస్తుతం విద్యార్థులు కూడా కుల,ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం కార్యాలయం వద్ద ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొంది.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి డిప్యూటీ తహసీల్దార్‌తోపాటు ఇతర పోస్టులు త్వరితగతిన భర్తీ చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు నర్సింలు,శివప్ప,రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రయాగరాజ్ కుంభమేళా పుణ్యస్నానాలతో భాగ్యం సిద్ధి

- బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి



ధారూర్,మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24):భూలోకంలోని సమస్త మానవాళికి మహా కుంభమేళా మోక్షం కలిగిస్తుందని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డిఅన్నారు.సోమవారం మహా కుంభమేళా కు వెళ్లి పుణ్యస్నానాలు ఆచరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గంగా,యమున, సరస్వతి నదుల త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాలు చేయడం ఎంతో పరమ పవిత్రమన్నారు. ప్రయాగరాజ్ అనే శబ్దాన్ని పలికినంత మాత్రాన్నే సకల పాపాలు పటాపంచలై పోతాయని శాస్త్రం చెబుతోందని పురోహితులు తెలిపారని అన్నారు.వీరితోపాటు బీఆర్ఎస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు దేవేందర్, తరిగోపుల మాజీ సర్పంచ్ వెంకట్ రాంరెడ్డి తదితరులు వెళ్లారు.

# ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారమే లక్ష్యం

- అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి
- ప్రజావాణి కార్యక్రమంలో **64** ఫిర్యాదులు స్వీకరణ



ఫిర్యాదులు స్వీకరిస్తున్న అధికారులు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24)ః జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజల ఫిర్యాదులను అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి, లా ఆఫీసర్ చంద్రావతి, డిఆర్ఓ హరిప్రియలతో కలిసి స్వీకరించారు. సోమవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో 64 ఫిర్యాదులు అందాయి.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం అధికారులు చొరవ చూపాలని, ఫిర్యాదులకు తక్షణ స్పందన ఇచ్చి, వెంటనే పరిష్కారం అందించాలని సూచించారు. సంబంధిత శాఖల జిల్లా అధికారులు ప్రతి దరఖాస్తును పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని, ప్రజల వినతులపై చేపట్టిన చర్యలను ఆన్లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ప్రజావాణి ద్వారా వచ్చిన ప్రతి ఫిర్యాదును ప్రాధాన్యతనిస్తూ సమస్యల పరిష్కారానికి సమయబద్ధ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొంటూ, ఈ కార్యక్రమాన్ని మరింత ప్రభావవంతంగా నిర్వహించేందుకు అధికారులు సమర్థంగా స్పందించాలన్నారు. అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా పరిష్కరించడంతో పాటు, ప్రతి ఫిర్యాదుదారుకు సంతృప్తికరమైన సమాధానం అందించాలని సూచించారు.

# పోలెపల్లి ఆలయ హుండి లెక్కింపు



కొడంగల్, ఫిబ్రవరి 24 (మేజర్‌న్యూస్): కొడంగల్ నియోజకవర్గ పరిధిలోని దుద్యాల మండలం పోలెపల్లి ఎల్లమ్మ ఆలయ హుండి లెక్కింపు సోమవారం నిర్వహించారు. కులకచర్ల మండలం పాంబండ శ్రీ రామలింగేశ్వరస్వామి ఆలయ ఈవో బాలనర్సయ్య ఆధ్వర్యంలో ఆలయ హుండిని లెక్కించారు. ఉత్సవాల్లో భక్తులు హుండిలో వేసిన కానుకల రూపంలో రూ.3 లక్షల 65వేల 534 నగదు వచ్చినట్లు ఆలయ మేనేజర్ రాజేందర్‌రెడ్డి తెలిపారు. అదే విధంగా భక్తులు 1100 గ్రాముల మిశ్రమ వెండిని సమర్పించినట్లు తెలిపారు. మినీ మేడారంగా పిలవబడే పోలెపల్లి ఎల్లమ్మ జాతర ఉత్సవాలు 5 రోజుల పాటు అంగరంగ వైభవంగా కొనసాగి సోమవారంతో ముగిశాయి.

# కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించిన ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి




డిజిటల్ తరగతుల ప్రారంభోత్సవంలో పాల్గొన్న ట్రైనీ కలెక్టర్ ఉమా హారతి

దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24)ః చదువులో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి వారి యొక్క విద్యాభివృద్ధికి ఉపాధ్యాయుల కృషి చేయాలని, అందుకోసం సాంకేతిక నైపుణ్యంతో విద్య ఎంతగానో దోహదపడుతుందని జిల్లా ట్రైని కలెక్టర్ ఉమా హారతి అన్నారు. సోమవారం పరిగి నియోజకవర్గం దోమ మండల పరిధిలోని బొంపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ బోధన, కంప్యూటర్ ల్యాబ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ట్రైనీ కలెక్టర్ మాట్లాడుతూ..విద్యార్థుల యొక్క విద్యాభివృద్ధికి సాంకేతిక పరిజ్ఞానంతో పాటు విద్య ఎంతగానో దోహద పడుతుందని, కంప్యూటర్ ఆధారంగా సులువుగా నేర్చుకొనుటకు, విద్యార్థులు చేసే తప్పులను కంప్యూటర్ గుర్తించి సరైన విధంగా నేర్చుకొనుటకు ఎంతగానో దోహదపడు తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏఎస్ఓ రమేష్, మండల విద్యాధికారి వెంకట్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు షఫీ, ఉన్నత పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, ఇన్చార్జి ఎంపీడీవో నరేందర్, ఆర్ ఐ సుదర్శన్, పంచాయతీ కార్యదర్శి మీనా, పాఠశాల చైర్ పర్సన్ నసీమా, సి అర్ పి వెంకటేష్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కీసరగుట్ట మహా శివరాత్రి జాతర ప్రత్యేక బస్సు సేవల ప్రారంభం




మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24)ః

కీసరగుట్ట శ్రీ రామలింగేశ్వర స్వామి మహా శివరాత్రి జాతర సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీ.జీ.ఎస్.ఆర్.టి.సి) గ్రేటర్ హైదరాబాద్ జోన్ కార్యనిర్వాహక సంచాలకులు శ్రీ రాజశేఖర్ సోమవారం కీసరగుట్ట బస్సు స్టాండ్ ప్రాంగణంలో జాతర ప్రత్యేక క్యాంపును ప్రారంభించారు.భక్తుల సౌకర్యార్థం కుషాయిగూడ, కంటోన్మెంట్, హకీంపేట, ఉప్పల్, చెంగిచెర్ల డిపోల నుండి, అలాగే ఈసీఐఎల్, సికింద్రాబాద్ రైల్వే స్టేషన్, ఘట్కేసర్, ఉప్పల్ నుంచి ప్రత్యేక బస్సులు నడపబడుతాయి.ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ గ్రేటర్ హైదరాబాద్ జోన్ శ్రీనివాస్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ సికింద్రాబాద్ డివిజన్ భీంరెడ్డి, కుషాయిగూడ డిపో మేనేజర్ మహేష్ కుమార్, రాణిగంజ్ డిపో మేనేజర్ శ్రీధర్, హకీంపేట డిపో మేనేజర్ భావాబుతి, ఉప్పల్ డిపో మేనేజర్ శ్రీనివాస్ మరియు ఉద్యోగుల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



చెక్కును అందజేస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (ఫిబ్రవరి 24)ః

దోమ మండల పరిధిలోని రాకొండ గ్రామానికి చెందిన కావలి అమృతమ్మ కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి చొరవతో కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ. 8500 చెక్కును ఆమె భర్త అయినా కావాలి వెంకటయ్యకు అందజేశారు. అలాగే రాకొండ గ్రామానికి అనుసంధానమైన తాండకి చెందిన వర్త్య దేవమ్మ, ఆరోగ్యం బాగాలేకపోవడంతో చికిత్స కొరకు తన భర్తకు వర్త్య రెడ్యా నాయక్‌కు మాజీ సర్పంచ్ చాపల లక్ష్మయ్య 50 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షులు కే.చంద్రయ్య, సి.శ్రీనివాస్, కొత్త అంజిలయ్య, చాపల రాములు, పాండు నాయక్, చాపల శ్రీనివాస్, రుక్మదిన్, కావాలి చంద్రయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రముఖ న్యాయవాది ఏఎల్ఎన్ రావు జీవితం ఆదర్శనీయం



### ఏఎల్ఎన్ రావు స్మారక క్రికెట్ పోటీల ప్రారంభోత్సవంలో జస్టిస్ బి. నగేష్

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :న్యాయవాద వృత్తి విలువలను పాటిస్తూ, అంకితభావంతో, క్రమశిక్షణతో ఆధార్శంగా నిలిచినా సీనియర్ న్యాయవాది ఏఎల్ఎన్ రావు స్మారక క్రికెట్ టోర్నమెంట్ పోటీలు హైదరాబాద్, అంబర్ పెట్ క్రికెట్ గ్రౌండ్స్ లో హైదరాబాద్ సిటీ సివిల్ కోర్ట్స్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వి. కృష్ణ రావు సౌజన్యంతో రెండు రోజుల పాటు ఈ న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్ పోటీలు జరగనున్నాయి. ముందుగా తెలంగాణ రాష్ట్ర హై కోర్ట్ జడ్జి బి. నగేష్ ఏఎల్ఎన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, బ్యాటింగ్ చేసి న్యాయవాదుల క్రికెట్ టోర్నమెంట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తాము చేసే పనుల్లో ఒత్తిళ్లకు గురికావద్దని, గెలుపు, ఓటమిలను మనసు మీదకు తీసుకోవద్దని, ఆటల్లో కానీ, ఏ వృత్తిలోనైనా కానీ నైపుణ్యం, సమర్ధత ఉన్నపుడు విజయం వర్తిస్తుందని అన్నారు. క్రీడలు మానసిక వికాసంతోపాటు మనుషుల మధ్య ఉన్న బేదాభిప్రాయాలు తొలిగిపోవడానికి దోహదపడుతాయని తెలిపారు. ఇండియన్ అసోసియేషన్ అఫ్ లాయర్స్ జాతీయ ప్రధాన కార్యదర్శి బొమ్మగాని ప్రభాకర్ మాట్లాడుతూ ఏఎల్ఎన్ రావు న్యాయవాదిగా అందరి మన్ననలను పొందాడని అన్నారు. నీతి, నియమాలు కలిగిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. అయన పేరున క్రికెట్ టోర్నమెంట్ పోటీలను నిర్వహించడం అభినందనీయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో హై కోర్ట్ జస్టిస్ నందికొండ నర్సింగ్ రావు, జెసిజె కీర్తి సింహ, బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ సునీల్ గౌడ్, సభ్యులు దుస్సా జనార్దన్, ఎమ్మెల్యే నవీన్ రెడ్డి, సీనియర్ న్యాయవాదులు ఏం. రామ్ చందర్ రావు, సి. దామోధర్వ్ రెడ్డి, ఇంజనీర్ ఇన్ చీఫ్ వి. ఎల్. ప్రవీణ్ కుమార్, సినీ నటి కావ్య, సిటీ సివిల్ కోర్ట్ బార్ అధ్యక్షులు వై. శ్రీనివాస చారి, ప్రధాన కార్యదర్శి డి. హర్షవర్ధన్, ఐఏఎల్ రాష్ట్ర నాయకులూ కెవిఎల్, జయశ్రీనివాస్, పి. రాములు, కె. నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ముగిసిన 'కళాభావన ఆలోచనల కళ' కార్యశాల

## ప్రధాన శిక్షకుడిగా ప్రముఖ ఆర్కిటెక్ట్, అర్బన్ డిజైనర్, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిశాంత్

హైదరాబాద్, మేజర్ న్యూస్ ప్రతినిధి: గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్, హైదరాబాద్ లో 'కళా భావన ఆలోచనల కళ' అనే అంశంపై ఇటీవల నిర్వహించిన రెండు రోజుల కార్యశాల విజయవంతంగా ముగిసినట్టు కార్యక్రమ సమన్వయకర్తలు రమ్య గీతిక, ఏ.సంకీర్తన సోమవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఇది విద్యార్థుల సృజనాత్మక ఆలోచన, ప్రభావవంతమైన ఆలోచనల అభివృద్ధిపై అవగాహనను మరింతగా పెంచడానికి రూపొందించినట్టు వారు తెలిపారు. ప్రముఖ ఆర్కిటెక్ట్, అర్బన్ డిజైనర్, నాగపూర్ లోని ప్రియదర్శిని ఇన్ స్టిట్యూట్ ఆఫ్ ఆర్చిటెక్చర్ అండ్ డిజైన్ స్టడీస్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిశాంత్ హెచ్ మనాపురే ప్రధాన శిక్షకుడిగా వ్యవహరించారన్నారు. ఆర్కిటెక్చరల్ ప్రాజెక్టులపై అవగాహన ఏర్పరచడానికి, వాటిని విజయవంతంగా పూర్తిచేయడానికి శక్తివంతమైన సాధనంగా 'ఉన్నతంగా ఆలోచించడం' యొక్క ప్రాముఖ్యతను ప్రొఫెసర్ మనాపురే తొలి రోజు కార్యశాలలో నొక్కి చెప్పినట్టు తెలిపారు. కమ్యూనికేషన్ కళను మెరుగుపరచడంపై దృష్టి సారించి, విద్యార్థులు తమ ఆలోచనలను సమర్థవంతంగా తెలియజేయడానికి వీలు కల్పించిందన్నారు. రెండవ రోజు, థీసిస్ విద్యార్థుల కోసం రూపొందించిన ఇంటెన్సివ్, యాక్టివిటీ-ఆధారిత సెషన్ అని, ఇందులో ముఖాముఖి చర్చలు నిర్వహించినట్టు తెలిపారు. అస్పష్ట ఆలోచనలను ప్రభావవంతమైన భావనలుగా మార్చడంలో ఇది విద్యార్థులకు ఉపకరించిందన్నారు. ఈ ముఖాముఖి విధానం లోతైన అవగాహనను, అర్థవంతమైన మార్పిడిని పెంపొందించిందని, ఇందులో పాల్గొన్న వారందరి ఆసక్తిని రెట్టింపు చేసినట్టు తెలిపారు. ఈ కార్యశాల ఒక పరివర్తనాత్మక అభ్యాస అనుభ వంగా నిరూపిత ౕమైందని, విద్యార్థులను విమర్శనాత్మక ఆలోచనా నైపుణ్యాలు, ఉచ్చారణలో స్పష్టత, వారి సృజనాత్మక దృక్పథాలను ఆచరణలోకి తీసుకురావడానికి ఆత్మవి శ్వాసంతో సన్నద్ధం చేసినట్టు కార్యక్రమ సమన్వయకర్తలు ఆ ప్రకటనలో పేర్కొ న్నారు.



# ఓఆర్ఎస్ఎల్ తయారీదారుల ఆధ్వర్యంలో 'డయేరియా సే డార్ నహీ' క్యాంపెయిన్

## -రాబోయే 2౦ సంవత్సరాలలో ఐదేళ్లలోపు ఉన్న ఐదు మిలియన్ పిల్లలను చేరడమే లక్ష్యం




హైదరాబాద్, మేజర్ న్యూస్: చిన్నారులలో డయేరియా మరణాలను అరికట్టడమే లక్ష్యంగా 'డయేరియా సే డార్ నహీ' క్యాంపెయిన్ ప్రారంభించినట్లు కెన్వ్యూ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ మనీష్ ఆనందనీ తెలిపారు. ఈ ప్రజారోగ్య క్యాంపెయిన్ పాపులేషన్ సర్వీసెస్ ఇంటర్నేషనల్ ఇండియా (పీఎస్ఐ ఇండియా)తో కలిసి చేస్తున్నామన్నారు. ఇటీవల వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ ఆమోదిత ఫార్ములాతో రెడీ టు డ్రింక్ ఓఆర్ఎస్ ను ప్రారంభించామన్నారు. ఐదు మిలియన్ల 5 సంవత్సరాల లోపు చిన్నారులను 2సంవత్సరాలలో చేరుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఈ క్యాంపెయిన్ ఉత్తరప్రదేశ్, బీహార్లోని 10 జిల్లాల్లో డయేరియాతో మృతి చెందే శిశువుల సంఖ్యను తగ్గించేందుకు, ఆరోగ్య పరిరక్షణను మెరుగుపరిచేందుకు కృషి చేయనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం భారత ప్రభుత్వ 'స్టాప్ డయేరియా క్యాంపెయిన్'కు తోడ్పాటు అందిస్తూ.. దేశంలో డయేరియాతో చనిపోయే చిన్నారుల సంఖ్యను జీరోకు తీసుకెళ్లే లక్ష్యాన్ని సాధించేందుకు పిల్లలకు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని కెన్వ్యూ (ఓఆర్ఎస్ఎల్ తయారీదారులు), పీఎస్ఐ ఇండియా, రాష్ట్ర ప్రభుత్వ సంస్థలు, స్థానిక ఆరోగ్య అధికారులతో కలిసి సమగ్ర డయేరియా నిర్వహణ ప్రణాళికను అమలు చేయనున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సమాజంలో డయేరియా నిర్వహణపై అవగాహన పెంచనున్నామని తెలిపారు. డయేరియా నిర్వహణలో కీలక పాత్ర పోషించే ఆరోగ్య కార్యకర్తలు (ఆశా) సామర్థ్యాన్ని పెంచడం ముఖ్యమన్నారు. డయేరియా కేసులను తొందరగా గుర్తించడం, ఐదేళ్ల లోపు పిల్లలకు ఒరల్ రీహైడ్రేషన్ సాల్ట్స్ (ఓఆర్ఎస్), జింక్ పంపిణీ చేయడం ద్వారా సమగ్ర చికిత్స అందించనున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ఉత్తర ప్రదేశ్‌లోని బదౌన్, మథుర, ఉన్నావో, మోరాదాబాద్, గోండా, శ్రావస్తి, ఫిరోజాబాద్, బీహార్‌లోని సుపౌల్, దర్భంగా, పూర్నియాలో అమలు చేయనున్నామన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యుహెచ్ఓ) సూచించిన ఒరల్ రీహైడ్రేషన్ సాల్ట్స్ (ఓఆర్ఎస్) డయేరియా చికిత్సకు బంగారు ప్రమాణంగా (గోల్డ్ స్టాండర్డ్) పరిగణించబడుతుందన్నారు. అయినా, తక్కువగా సూచించబడుతుందన్నారు. నేషనల్ ఫ్యామిలీ హెల్త్ సర్వే-5 (2019-21) ప్రకారం.. ఐదేళ్లలోపు పిల్లలకు ఓఆర్ఎస్ అందించబడే శాతం క్రమంగా మెరుగుపడుతుందన్నారు. ఇది 60.6శాతంగా ఉందని, అయిమా తక్కువగానే ఉందన్నారు. ఉత్తర ప్రదేశ్‌లో డయేరియాతో బాధపడుతున్న పిల్లల్లో మూడింట రెండు వంతుల మంది (63 శాతం) తక్కువ నీరు తాగడం లేదా పూర్తిగా తాగకపోవడం అన్నారు. ఇది సమగ్ర డయేరియా నిర్వహణ పద్ధతుల అవసరాన్ని స్పష్టంగా చూపిస్తుందన్నారు. ఓఆర్ఎస్ఎల్ మా ప్రతిష్టాత్మక ఎలెక్ట్రోలైట్ బ్రాండ్ అన్నారు. అధునాతన హైడ్రేషన్ ఫార్ములేషన్‌లతో ఫ్లూయిడ్, ఎలెక్ట్రోలైట్‌లు, ఎనర్జీ సంబంధిత శాస్త్రాన్ని ముందుకు తీసుకెళుతుందన్నారు. ఈ సందర్భంగా పీఎస్ఐ ఇండియా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ముకేశ్ కుమార్ శర్మ మాట్లాడుతూ డయేరియా నివారణ కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న అవగాహన కార్యక్రమాలు, శుభ్రత ప్రమాణాల ప్రచారం, పోషకాహార అలవాట్లను ప్రోత్సహించడం, ఓఆర్ఎస్ వినియోగాన్ని పెంపొందించడం వంటి చర్యలు అభినందనీయం అన్నారు. పీఎస్ఐ ఇండియా నేషనల్ హెల్త్ మిషన్, భారత ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ప్రభుత్వాలకు విశ్వసనీయ భాగస్వామిగా, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిని విస్తరించేందుకు, డయేరియా మరణాలను తగ్గించేందుకు కట్టుబడి ఉందన్నారు

# వ్యక్తి అదృశ్యం... కేసునమోదు



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 24):కందుకూరు గ్రామంలో నివసిస్తున్న వ్యక్తి అదృశ్యమైన ఘటన కందుకూరు పోలీస్‌స్టేషన్ కేసు నమోదు అయింది. సోమవారం సీఐ కె.సీతారాం తెలిపిన వివరాల ప్రకారం కురుమిద్ద గ్రామం, యాచారం మండలం , రంగారెడ్డి జిల్లాకు చెందని మార్చ అంజయ్య వయస్సు 50, కందుకూరు గ్రామంలో నివాసం ఉంటున్నారు. ఈ నెల 21 వ తేదిన మధ్యాహ్నం 12 సమయంలో ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి బయటకు వెళ్లి ఇంటికి తిరిగిరాలేదు.కుటుంబ సభ్యులు ఎంత వెతికిన ఆచూకి తెలియక పోవడంతో సోమవారం కందుకూరు పోలీస్టేషన్‌లో కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు ఈ మేరకు మిస్సింగ్ కేసునమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు వారు సీఐ తెలిపారు.

# రైతులకు నాణ్యమైన విద్యుత్ సరఫరాను అందించాలి : ముచ్చర్ల రైతులు ఏఈకి వినతి

కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఫిబ్రవరి 24): రైతులకు అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని రైతులు కోరారు. కందుకూరు మండలం ముచ్చర్ల రైతులు సోమవారం విద్యుత్ శాఖ ఏఈకు వినతిపత్రం అందజేస్తూ...గత ప్రభుత్వంలో నాణ్యమైన విద్యుత్ 24 గంటలు సరఫరా ఉండేదని, గత సంవత్సరం నుండి నాణ్యమైన విద్యుత్ అందడం లేదని, దీనితో లో ఓల్టేజితో బోర్ మోటర్లు, స్టాటర్లు, ఇండ్లలో ప్యాన్లు, టీవీలు,ఫ్రిజ్‌లు మొదలైన విద్యుత్ పరికరాలు కాలిపోతున్నాయని తెలిపారు. విద్యుత్ అధికారులు సమస్యలను గుర్తించి నాణ్యమైన విద్యుత్ అందేవిధంగా కృషి చేయాలని రైతులు, గ్రామస్తులు కోరారు.సమస్యను పరిష్కరించకపోతే డీఈ కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కాస నర్సింహ, గడ్డం మహిపాల్‌రెడ్డి, బండ నర్సింహ, ఎం.రాజు, బుడ్డోని భిక్షపతి, టి.రాజు, కె.జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మహిళ మెడలో నుండి పుస్తెలతాడు అపహరణ

### దొంగను పట్టుకొని పోలీసులకు అప్పగించిన స్థానికులు

శంకర్పల్లి మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24) మహిళ మెడలో నుండి పుస్తెలతాడు దొంగిలించిన సంఘటన శంకర్పల్లి మండలం కొత్తపల్లి గ్రామ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కలివేముల సులోచన, భర్త రాజు గౌడ్ కొత్తపల్లి గ్రామంలోని కళ్ళు దుకాణంలో కల్లు అమ్ముతూ జీవనం కొనసాగిస్తారు. సోమవారం రోజున రోజు మాదిరిగానే కళ్ళు దుకాణంలో ఉండగా, మధ్యాహ్నం ఒంటిగంట సమయంలో చేవెళ్ల మండలంలోని ఖానాపురం గ్రామానికి చెందిన మురళి (26), కళ్ళు కావాలని వచ్చి కల్లూ అమ్ముతున్న సులోచన మెడలో నుండి 3.5 తులాల పుస్తల తాడును లాక్కొని వెళ్తూ ఉండగా, అక్కడ ఉన్న అదే గ్రామానికి చెందిన మహమ్మద్ హబీబ్ మరియు మరికొందరు వ్యక్తులు కలిసి అతన్ని పట్టుకుని చితకబాది, శంకరపల్లి పోలీసులకు అప్పగించారు. సులోచన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. నేరస్తున్ని పట్టుకున్న స్థానికులను సిఐ శ్రీనివాస్ గౌడ్ అభినందించారు.

# ఘనంగా మూల సంతోష్ గౌడ్ 25వ వివాహ దినోత్సవ వేడుకలు



రాజేంద్రనగర్(మేజర్ న్యూస్ ) రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని బుద్వేల్ కు చెందిన మూల సంతోష్ గౌడ్ 25వ వివాహ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సోమవారం సంతోష్ గౌడ్ స్నేహితులు, కుటుంబ సభ్యుల మధ్య ఘనంగా నిర్వహించి సంతోష్ గౌడ్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు. సంతోష్ గౌడ్ కు బుద్వేల్ కు చెందిన కే శ్రీనివాస్ గౌడ్, రమేష్ గౌడ్, ఎస్.కె నజీర్, మూల నిరంజన్ గౌడ్, జి కిరణ్ గౌడ్, రంటయ్య చారి, నరేష్ కుమార్, మల్లేష్ యాదవ్, ఎం నాగరాజు, ఎం రమేష్ నాయిని లు పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

● మేడ్చల్ కలెక్టరేట్ వద్ద నిరసన



కలెక్టరేట్ ముందు ధర్నా చేస్తున్న దృశ్యం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( ఫిబ్రవరి 24): తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టరేట్ ఎదుట సోమవారం జర్నలిస్టులు భారీగా నిరసనకు దిగారు. ఇళ్ల స్థలాలు, కొత్త అక్రిడిటేషన్ కార్డులు, ఆరోగ్య బీమా, పింఛన్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. టిడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు మాట్లాడుతూ, జర్నలిస్టులు కనీస వేతనాలతో జీవనం కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని, ప్రభుత్వం తక్షణమే ఆర్థిక భద్రత కల్పించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. మేడ్చల్ జిల్లా కోశాధికారి బెలిదే అశోక్ మాట్లాడుతూ, ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని, సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో రివ్యూ పిటిషన్ వేసి జర్నలిస్టులకు అనుకూలంగా చర్యలు చేపట్టాలని సూచించారు. మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి రోజారాణి మాట్లాడుతూ, మహిళా జర్నలిస్టులకు రాత్రి రవాణా సదుపాయం కల్పించాల్సిన అవసరం ఉందని, వారి భద్రతకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ నిరసన కార్యక్ర మంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గుమ్మడి హరిప్రసాద్, మల్కాజ్గిరి అధ్యక్షుడు పబ్బు మల్లేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం అదనపు కలెక్టర్ విజయే ందర్ రెడ్డికు వినతిపత్రం అందజేశారు. జర్నలిస్టుల హక్కులను పరిరక్షించేం దుకు ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వారు డిమాండ్ చేశారు.



అదనపు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం.

# సంస్కృతి కళాశాలలో ఘనంగా టెక్ట్రిక్స్-2కె25 సాంకేతికోత్సవం



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(ఫిబ్రవరి, 24): విద్యార్థుల్లో దాగిఉన్న సాంకేతిక నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు కళాశాలల్లో నిర్వహించే సాంకేతికోత్సవాలు ఎంతగానో దోహదపడతాయని తెలంగాణ రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి కార్యదర్శి పుల్లయ్య అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్‌లో గల సంస్కృతి ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో టెక్ట్రిక్స్ 2కె25 పేరుతో రెండు రోజుల పాటు సాంకేతికోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ నేటి యుగంలో సాంకేతిక పరిజ్ఞానం కీలక పాత్ర పోషిస్తుందని, విద్యార్థులు పరిశోధన-అభివృద్ధిపై దృష్టి సారించి తమ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఇలాంటి టెక్నికల్ ఫెస్టలు విద్యార్థులకు కొత్త ఆలోచనలకు వేదికగా నిలుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమానికి 1400 మంది విద్యార్థులు రిజిస్టర్ చేసుకోగా 32 ఈవెంట్లలో 16 సాంకేతిక పోటీలు, 16 నాన్ టెక్నికల్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంస్కృతి గ్రూప్ ఆఫ్ ఇనిస్టూషన్స్ డైరక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్‌రెడ్డి, ఇంజనీరింగ్ ప్రిన్సిపాల్ డా.పి.జనకిరాములు, ఫార్మసీ ప్రిన్సిపాల్ డా.కె.శ్రవణ్ కుమార్, పాలిటెక్నిక్ ప్రిన్సిపాల్ కె.శివకేశవరెడ్డి, ప్రొఫెసర్ జె.మోహన్, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# కీసరగుట్ట బ్రహ్మోత్సవాల బందోబస్తు ఏర్పాట్లు పరిశీలించిన రాచకొండ పోలీస్ కమిషనర్

● బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి: సీపీ సుధీర్ బాబు, ఐపీఎస్




కీసర,మేజర్ న్యూస్: మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా జరగనున్న కీసరగుట్ట బ్రహ్మోత్సావాల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా, ప్రశాంతంగా జరిగేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు ఐపీఎస్ భద్రతాపరమైన చర్యలపై సమీక్ష నిర్వహించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చేయాల్సిన ఏర్పాట్ల గురించి, బందోబస్తు విధుల్లో ఉన్న సివిల్, ట్రాఫిక్ మరియు ఇతర విభాగాల అధికారులు మరియు సిబ్బందికి సూచనలు చేశారు. సోమవారం కీసరగుట్టలో జరిగిన సమీక్షలో రాచకొండ కమిషనర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సావాల సమయంలో భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉండడం వల్ల భద్రతా పరమైన పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజాప్రతినిధులు, విఐపీలతో పాటు సాధారణ భక్తులకు కూడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, మహిళా భక్తులు, పిల్లలు, వృద్ధుల కోసం ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బందోబస్తు విధుల్లో ఉన్న అధికారులు మరియు సిబ్బంది తమకు కేటాయించిన విధులను అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలన్నారు. బ్రహ్మోత్సవాలు ముగిసే వరకు ప్రతి అధికారి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్యబృందం అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో ప్రజల సౌకర్యార్థం డాక్టర్ల బృందంతో పాటు అంబులెన్సును, బీపీ షుగర్ వంటి వాటితో పాటు ఇతర అత్యవసర మందులు కూడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు.భక్తులతో పాటు బందోబస్తు విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది యొక్క క్షేమం కూడా తమకు అంతే ముఖ్యమని, పోలీసు సిబ్బంది అనుకోని పరిస్థితుల్లో అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని, అంతేకాకుండా ప్రత్యేక వైద్య చికిత్స తీసుకుంటున్న సిబ్బందికి అవసరమయ్యే మందులు కూడా అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. సురక్షితమైన తాగునీరుతో పాటు వేసవి తాపానికి కొందరు వడదెబ్బకు గురయ్యే ప్రమాదం ఉంది కాబట్టి ఓఆర్ఎస్ ప్యాకెట్లు విస్తృతంగా అందుబాటులో ఉంచాలని సూచించారు. పారిశుధ్య ఏర్పాట్లు సక్రమంగా ఉండాలని, మహిళల కోసం ప్రత్యేకంగా మొబైల్ టాయిలెట్లు ఏర్పాటు చేసేలా చూడాలని సంబంధిత అధికారులకు సూచించారు.

ఆలయ ప్రాంగణంలో అన్ని వైపులా ఏర్పాటు చేసిన సిసిటీవీ కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ అధికారులు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తూ ఉండాలని, మహిళా భక్తుల రక్షణ కోసం షీ టీం బృందాలు కూడా విధుల్లో ఉండాలని పేర్కొన్నారు. భారీసంఖ్యలో భక్తులు దైవదర్శనం కోసం వచ్చే అవకాశం ఉంది కాబట్టి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా జరిగేలా చూడాలని కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో మల్కాజ్ గిరి డిసిపి పివి పద్మజ ఐపిఎస్, డిసిపి క్రైమ్ అరవింద్ బాబు, ఐటి సెల్ ఏసీపీ నరేందర్ గౌడ్ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



నిరుద్యోగులు ప్రైవేట్ రంగాల్లో

# ఉపాధిని ఎంచుకోవాలి

● ఎంపీడీవో గీతారెడ్డి

శామీర్ పేట, మేజర్ న్యూస్ (ఫిబ్రవరి 24): యువత ప్రైవేట్ రంగాల్లో ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మూడు చింతలపల్లి ఎంపీడీవో గీతారెడ్డి అన్నారు. సోమవారం మూడు చింతలపల్లి మండల కేంద్రంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి మరియు ఈజీ ఎం ఎం ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో మెగా జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో గీతారెడ్డి మాట్లాడుతూ... ఈ జాబ్ మేళాకు మండలానికి చెందిన మొత్తం 146 మంది హాజరు కాగా, అందులో 89 మంది వివిధ కంపెనీలకు సంబంధించిన ఉద్యోగ అవకాశాలకు ఆసక్తి కనబరిచారని, ఇలాంటి జాబ్ మేళా ను యువత సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ మంగతాయారు, ఏపీఎం శేఖర్, సీసీలు, వివోఏ లు, జిల్లా సమైక్య అధ్యక్షురాలు, ట్రైనర్ సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## కీసర గుట్టలో ఆర్య వైశ్య, రెడ్డి, వంశ రాజ్ సంఘాల ఆధ్వర్యంలో భక్తుల సేవలో అన్నదానం



కీసర,మేజర్ న్యూస్( ఫిబ్రవరి, 24): మహా శివరాత్రి సందర్భంగా ఆర్య వైశ్య నిత్యాన్న దాన సంస్థ, రెడ్డి అసోసియేషన్ కీసర గుట్ట, వంశ రాజ్ సంఘం వేర్వేరు విభాగాల్లో ప్రతిరోజూ అన్నదానం నిర్వహించి భక్తులకు సేవలు అందించనున్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయ నిర్వాహకులు, అధికారులు భక్తుల కోసం ప్రత్యేక పూజలు, హెూమాలు, భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని అన్నదాన ఏర్పాట్లు విశేషంగా చేయబడినట్లు నిర్వాహకులు తెలిపారు.




# "క్రీడలతో యువత భవిష్యత్తు మెరుగవుతుంది" - శివ సేనా రెడ్డి

**జిల్లా యువజన క్రీడల శాఖ ఆధ్వర్యంలో ఆటల పోటీలు ప్రారంభం**



కీసర,మేజర్ న్యూస్(ఫిబ్రవరి,24): మహా శివరాత్రి సందర్భంగా కీసర గుట్టలో జిల్లా యువజన క్రీడల శాఖ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న ఆటల పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికా రిక సంస్థ (సాట్స్) చైర్మన్ శివ సేనా రెడ్డి, ఆలయ చైర్మన్ నారాయణ శర్మ కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శివ సేనా రెడ్డి మాట్లాడుతూ, "క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఒప్పంద స్వభావాన్ని పెంపొందించడంతో పాటు, వారి భవిష్యత్తును మెరుగుపరచడానికి సహాయపడతాయి. ప్రభుత్వం క్రీడల అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తోంది" అని పేర్కొన్నారు.

**"క్రీడలు మానసిక, శారీరక వికాసానికి సహాయపడతాయి" - మన్నే నాగ ఫణీంద్ర**

ప్రత్యేక అతిథిగా హాజరైన మన్నే నాగ ఫణీంద్ర మాట్లాడుతూ, "క్రీడలు ఆరోగ్యాన్ని మెరుగుపరిచే ప్రధాన మార్గం. ఇది యువతలో పోటీ ఆత్మను పెంచి, సమాజంలో గొప్ప స్థానాలను సంపాదించేందుకు తోడ్పడుతుంది" అని అన్నారు. ఈ పోటీల్లో విజేతలకు షీల్డ్‌లు, క్యాష్ ప్రైజ్‌లు బహుమతులుగా అందించనున్నారు. మన్నే సుబ్రహ్మణ్యం ట్రస్ట్, యం-పవర్ కంపెనీ ఈ బహుమతులను స్పాన్సర్ చేశాయి. ఈ కార్యక్రమంలో ఈవో సుధాకర్ రెడ్డి, కీసర గుట్ట పాలక మండలి సభ్యులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొని పోటీలను ఉత్సాహంగా వీక్షించారు.